చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు	అ	పై
సంవత్సర చందా	26	0	0
అర్ధ సంవత్సర చందా	13	8	0
మూడు మాసముల చందా	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1

ఆంధ్రపత్రిక

319392

కె. వీరాస్వామి గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA- MADRAS సంపుటం 43. సంచిక 216 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 9-11-1956 Reg. No M 1118 6 పేజీలు 1 అణా

ప్రపంచ యుద్ధానికి దారితీసే చర్యలు సాగించరాదు

'అదే దృక్పథంతో బ్రిటిష్ దురాక్రమణలను ఖండించాము' అని బుల్గానిన్‌కు నెహ్రూ లేఖ

యుద్ధం మూలాన కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని స్పష్టీకరణ: హంగరీ పరిస్థితిపై తర్వాత వ్రాస్తానని రష్యాప్రధాని జవాబు

ఢిల్లీ, నవంబరు 8: ప్రపంచ యుద్ధానికి దారితీసే ఏ చర్య అయినా సరే, అది ప్రజానీకానికి ఘోర అపచారమే అవుతుంది అదే భావంతో ఈజిప్టుపై జరిగిన దురాక్రమణ చర్యను మేము ఖండించాము దురాక్రమణను అణచడానికి మీరు నిశ్చయించినట్లు చేసిన ప్రకటన మంచిదే కానీ యుద్ధం మూలంగా ఏసమస్యా పరిష్కారం కాదు కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయి—అని శ్రీ నెహ్రూ, రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్‌కు లేఖ వ్రాశారు

హంగరీ పరిస్థితిపై కూడా శ్రీ నెహ్రూ ఆందోళన వెల్లడించారు శాంతిస్థాపన కృషిలో భారత ప్రభుత్వ పాత్రను మెచ్చుకుంటూ శ్రీ బుల్గానిన్ హంగరీ విషయం ఆ తర్వాత వివరంగా వ్రాస్తామన్నారు

పత్రికా ఆసియాలో గురాక్రమణలను అణచివేయడానికి తాము నిశ్చయించుకున్నామని శ్రీ బుల్గానిన్ చేసిన ప్రకటనపై శ్రీ నెహ్రూ అయిదవకు ఇలా వ్రాశారు మీ సంకేతాన్ని మీ రాయబారి నాకు ఇవాళ మధ్యాహ్నం అందజేశారు కృతజ్ఞుడను మీ శేఖలోని అంశాలపై మీ రాయబారితో ప్రసంగించాను, మా వైఖరిని వివరించాను ఈజిప్టుపై ఇజ్రేల్ కౌలుదువ్వడం, అందులో బ్రిటన్ ఫ్రాన్సులు కల్పించుకోవడం మాకు ఎంతో విచారాన్ని కలిగించినవసంగతి మీకు తెలుసును సమితిలోనూ ఇతరత్రాకూడా మా అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించాము సమితితీర్మానాలను నిర్లక్ష్యం చేస్తున్నవారి చర్యలపట్ల విచారాన్ని వెలిబుచ్చాము. బలం ఎక్కువగా ఉన్నదికదా అని కొందరు ఈజిప్టుపైన రాజకీయమైన ఇతరమైన నిర్ణయాలను రుదాలనీ, ఈజిప్టు స్వాతంత్ర్యాన్ని భంగపరచటానికి పూనుకున్నందువల్ల, మాకు ఈజిప్టుపట్ల ఆమేయమైన హామీభూతికలిగింది. ఈ యుద్ధ ప్రమాదం ఒక్క ఈజిప్టును మాత్రమే కలచి వదిలేసేదికాదు బలంలేనిదేశాలన్నింటిపైనా పడే తెడద ఇదంతా మాకు చాలా బాధాకరంగా పరిణమించింది సైనికమైనవత్తా ఎక్కువగాలేని దేశాలపైన సైనికంగా శక్తివంతాలైన రాజ్యాలు ఇట్లా విరుచుకుపడుతూ వస్తే, మనం నిజంగా, పశుబలంయుగానికి, అరణ్య సాగరకతకు తిరిగి చేరుకుంటున్నామనవలసివస్తుంది సహజీవనం, పరస్పరగౌరవం, నిరాక్రమణ సంకల్ప ప్రకటనలు, నిర్యుద్ధపు ఒడంబడికలు, ఇవిఅన్ని నిస్సారప్రకటనలైనిరర్థకాలై, ప్రపంచం ఒక అంతర్జాతీయ సైనికత్వానికి లోనవుతుంది"

ఒక ఆశాజ్యోతి

"ఈ సితిలో ఒక్కటే ఆశాజ్యోతి కనపడుతున్నది ప్రపంచంలో ప్రముఖాభిప్రాయాలూ, సమితి, దురాక్రమణను నిరసిస్తున్నాయి. ఆ అభిప్రాయాలు పానుకూలం కావడానికి కొంత అంకురారోపణ జరిగింది యుద్ధ విరమణకోసం సమితిచేసిన తీర్మానం యుద్ధవిరమణకు మాత్రమేగాక ఈజిప్టు నుంచి విదేశీబలాల ఉపసంహరణకు కూడా దారితీయ వచ్చును అదే జరిగిపోతే పరిస్థితుల పరిష్కారం సుగమమవుతుంది సమస్యా పరిష్కారం సంగతి అట్లా ఉంచి, ఇప్పుడే నేను విన్న సంగతినిబట్టి, ఈ జిప్టు గడ్డనుంచి ఇజ్రేలి దళాలు వెళ్ళిపోవాలని బ్రిటన్ కోరుతున్నట్లు తెలుస్తున్నది"

భారతదేశానికి యుద్ధం అయిష్టం

"మీకు తెలుసు భారతీయులం, అందరమూ యుద్ధం అంటే అయిష్టం మాపేరారమే యుద్ధం ఏసమస్యలనూ పరిష్కరించలేదు అదే పారమే యుద్ధం కొత్త సమస్యలను తెచ్చిపెట్టుంది నేడు యుద్ధం చాలా ఘోరమైన దర్య ప్రజా సమూహాయం సహించదనిది శాంతికోసం మీదేశమే ఒక ఉద్యమానికి నాయకత్వం తీసుకున్నదికదా మీరు దురాక్రమణలను అణచాలని చేసిన ప్రకటనకు చాలా హర్షం వెల్లడిస్తున్నాము కానీ ప్రపంచ యుద్ధానికి దారితీసే ఏ దర్య అయినా సరే, అది ప్రజానీకానికి ఘోరఅపచారమే అవుతుందని భావిస్తున్నాము ఇదే భావంతో మేము ఈజిప్టుపై జరిగిన దురాక్రమణ చర్యను కూడా ఖండించాము"

చైనా హెచ్చరిక

పెకింగ్, నవంబర్ 8 ఈజిప్టు భూభాగంనుంచి విదేశ సైన్యాల ఉపసంహరణ తక్షణమే జరగాలనీ, లేకపోతే దురాక్రమణ దారులను అణచడానికి తాను బోక్యం కల్గించుకొని తీవ్రమైన చర్యలను తీసికోవలసి వస్తుందనీ బ్రిటన్ ఫ్రాన్సులకు చైనాప్రభుత్వం హెచ్చరించింది

ఈజిప్టుపై దాడి జరుగుతుండగా చైనా చూస్తూ ఊరుకోవని చైనా ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఈజిప్టు భూభాగంనుంచి విదేశ సైన్యాల ఉపసంహరణ తక్షణమే జరగాలని స్పష్టం చేసింది

"ఈ ఉపసంహరణ జరగకపోతే, అవసరమైన చర్యలను చైనా తీసికొంటుంది అవసరమైన ఆ యుధాలను సైన్యాలను పరిఘరాచేసి, దురాక్రమణ దారులను ఎదుర్కొనడంలో చైనా ఈజిప్టుకు సహాయం చేస్తుంది ఈ విషయంలో రష్యా తీసికొన్న దర్యలను, బుల్గానిన్ వ్రాసిన లేఖలను అమెరికా ప్రతిఘటించింది అమెరికా, రష్యా పటాలాలను సంయుక్తంగా పంపి దురాక్రమణ అణచాలన్న శ్రీ బుల్గానిన్ కోరికను ఐసెన్‌హోవర్ నిరాకరించారు అంతర్జాతీయ సైనిక దళాన్ని ఏర్పాటు చేయడంలో అమెరికా చాలా కృత్రిమ విధానాన్ని అవలంబిస్తోంది ఈ దళాన్ని అమెరికా ప్రత్యేకాధికారంతోనే సమర్థించింది రూయజ్ కౌలుపను ఎలాగైనా తిప్పచేతులలో ఉంచుకొని, ఈజిప్టుపై తీవ్రత్వం తగ్గించాలని అమెరికా చూస్తోంది. ఇదిమాత్రం మీలేదు"

పరిస్థితి విరమిస్తోంది

ఇజ్రాయిల్ నిరాకరణపై సమితికార్యదర్శి హెచ్చరిక

న్యూయార్క్, నవంబరు 8 ఈజిప్టు-ఇజ్రాయిల్ యుద్ధవిరమణ పరిహద్దులను ఇజ్రాయిల్ తిరస్కరించడంతో పరిస్థితి విషమించి, మధ్యప్రాచ్యసమస్యా పరిష్కారం జటిలం అయిపోతున్నదని సమితి కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్‌షల్డ్ నేడు బ్రిటన్, ఫ్రాన్సులను హెచ్చరించారు

ఈజిప్టునుంచి అన్ని సైన్యాలు పోవాలని సమితి ఆదేశం

అంతర్జాతీయ దళం: హామర్షెల్డ్ పథకానికి ఆమోదం

న్యూయార్క్, నవంబరు 7: ఈజిప్టునుంచి, ఫ్రెంచి, ఇజ్రేల్ సైన్యాలు తక్షణం తరలిపోవాలంటూ ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి ఇవాళ అత్యవసర సమావేశంలో ఆమోదించింది అమెరికా ఈ తీర్మానానికి అనుకూలంగానూ ఇజ్రేల్ ఒక్కటే ప్రతికూలంగానూ వోటు చేశాయి బ్రిటన్ ఫ్రాన్స్‌లతో సహా 10 రాజ్యాలు ఎటూ వోటు చెయ్యలేదు

కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ సూచించిన తొమ్మిదంశాల అంతర్జాతీయ రక్షకదళ నిర్మాణ పథకాన్ని కూడా సమితి ఆమోదించింది ఈ తీర్మానంపై రష్యా తజిప్టు ఇజ్రేల్ మొదలైన 12 రాజ్యాలు తటస్థంగా ఉన్నాయి ఏ రాజ్యమూ ప్రతికూలంగా వోటు చెయ్యలేదు

ఆసియా, ఆఫ్రికాల తరపున సమితిలో సింహళం ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 65 రాజ్యాలు వోటుచేశాయి ఇజ్రేల్ ప్రతికూలంగా వోటు చేసింది తటస్థంగా ఉన్నవి పది రాజ్యాలు బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, బెల్జియం, హాలండ్, లక్సెంబర్గ్, లాఓస్, పోర్చుగల్, దక్షిణాఫ్రికా

అంతర్జాతీయ రక్షక దళం తీర్మానాన్ని అర్జెంటైనా, బర్మా, సింహళం డెన్మార్క్, ఈక్వెడార్, ఎథియోపియా, స్వీడెన్‌ల తరపున డెన్మార్క్ ప్రతిపాదించింది

ఈ తీర్మానానికి అనుకూలంగా 64 రాజ్యాలు వోటు చేశాయి ఏ రాజ్యమూ ప్రతికూలంగా వోటు చెయ్యలేదు పోలియట్ రష్యా, ఇతర కమ్యూనిస్టు రాజ్యాలు, ఈజిప్టు, ఇజ్రేల్, దక్షిణాఫ్రికాలు తటస్థంగా వున్నాయి

ఆసియా రాజ్యాలకు అమెరికా మద్దతు

ఐక్యరాజ్య సమితి ఇవాళ తిరిగి పశ్చిమాసియా సమస్య చర్చకు అత్యవసర సమావేశం జరిపినప్పుడు ఆసియా ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని సింహళ ప్రతినిధి ప్రతిపాదించారు

తక్షణం బ్రిటన్, ఫ్రెంచి, ఇజ్రేల్ సైన్యాలుఈజిప్టునుంచి తొలగిపోవాలని ఈ తీర్మానం ఆదేశిస్తున్నది

బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రేల్ ప్రభుత్వాలు యుద్ధం విరమించడానికి సమ్మతించి, అర్థంలేని మారణ చర్యలను విధ్వంసాన్ని అరికట్టేందుకు సింహళ ప్రతినిధి హర్షం ప్రకటించారు

కాని ఇంకా ఆ రాజ్యాల సైన్యాలు ఈజిప్టునుంచి ఉపసంహరించడంలో సందుకు విచారం వెలిబుచ్చారు

ఈజిప్టులో ఇంకా ఈ సైన్యాలు ఉండడానికి ఆ రాజ్యాలకు ఎలాటి నైతిక న్యాయ హేతువూలేదు వెంటనే ఆ సైన్యాలను తరలించడం ఆ రాజ్యాల కర్తవ్యం

ఈ తీర్మానాన్ని అమలు జరపడంలో, అంటే బ్రిటిష్, ఫ్రెంచి, ఇజ్రేల్ సైన్యాలను ఉపసంహరించుకోడంలో ఎంతమాత్రం జాప్యం జరగకూడదని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి అన్నారు. వీలైనంత త్వరలో ఆ ప్రాంతానికి అంతర్జాతీయ రక్షక దళాన్ని పంపడం అవసరం ఈ దళాన్ని అక్కడికి చేర్చడానికి అమెరికా సహాయపడగలదని శ్రీ లాడ్జి వాగ్దానం ఇచ్చారు

ఈ తీర్మానం పూర్వ సమితి తీర్మానానికి అనుకూలమైనదే అంటూ, పైగా చర్యలకు గురైన వారిపట్ల శ్రీ లాడ్జి సానుభూతి తెలిపారు.

తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, అంతర్జాతీయదళం వచ్చి ఆ ప్రాంతం చేరకముందు సైన్యాలను అక్కడే ఉండనివ్వాలని బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్ వాదించారు

ఇజ్రేల్‌ను పంపడం బ్రిటన్ కర్తవ్యంట!

ఈజిప్టు భూభాగంనుంచి ఇజ్రేల్ సైన్యాలు తరలిపోయేలా చూసే కర్తవ్యం బ్రిటన్‌పైనే ఉందని శ్రీ డిక్సన్ అన్నారు

సూయజ్ కౌలువలో తిరిగి రవాణాకు అనుకూలంగా ఆటంకాలను తొలగించడానికి తమ నిపుణులను వెంటనే నియోగించడానికి బ్రిటన్ ఫ్రాన్స్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు.

అయితే అంతర్జాతీయ దళ నిర్మాణానికి ఇది మరకుగా చెప్పడం లేదన్నారు కాని సూయజ్‌ను కాపు చెయ్యడానికి బ్రిటన్ నిపుణులే పూనుకోవడం హేతుయుక్తం అన్నారు

పశ్చిమాసియా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి త్వరలో భిన్నదేశాలనుండివచ్చి సమావేశ పరచడం

(4 వ పేజీ 5 వ కాలం చూడుడు.

విప్లవం మానుకోండి అని రష్యాన్ల విజ్ఞప్తి

హంగరీలో కల్లోలం సాగింపు

వియన్నా, నవంబరు 7: బుడాపెస్టులోనూ, దక్షిణ హంగరీలోనూ విప్లవకారుల చర్యలు తీవ్రంగా సాగుతూనే ఉన్నాయి రష్యా అధికారులు, విప్లవాన్ని మానుకొనండని రేడియోలో విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు బుడాలో పెస్టులో వార్‌లో చాలా ప్రాంతాలు తగులపడిపోతూనే ఉన్నాయి

పోట్లాటలు ఎక్కడికక్కడే ప్రజ్వలిస్తున్నాయని ఒక ప్రచ్ఛన్న రేడియో ప్రసారం చేస్తున్నది ఆస్ట్రియాలోకి చాలామంది కొండెకోకులు చేరుకున్నారు ఇవ్వాళ రాత్రి 600 మంది హంగరీ సైనికులు వచ్చారు వీరి ఆయుధాలను లాక్కొని, ప్రత్యేక శిబిరాలకు పంపారు

బుడాపెస్ట్‌లో దుకాణాలు మూసివేసి ఉన్నాయి వాలు సరోజాల క్రిందట జానోస్ కాదర్ నూతన ప్రధానిగా వచ్చినప్పటినుంచీ కర్ఫ్యూ అమలులో ఉంది.

ఇట్లా బుజ్జువైంది

మాస్కోలో 'అక్టోబరు విప్లవ' సైనిక విన్యాస ప్రదర్శనలో మాట్లాడుతూ పోలియట్ రక్షణ మంత్రి మార్షల్ జార్జి ఝుకోవ్ "ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సు ఇజ్రేల్‌లదాడి, హంగరీలో అభివృద్ధి నిరోధకుల చర్యలూ, సోవియట్ రష్యాకు ఇతర దేశాలకూ కలతిలు పెటడానికి జరుగుతున్నటు బుజువైంది" అన్నారు

ఈ సైనిక విన్యాసానికి అట్లాంటిక్ కూటమి రాజ్యాల రాయబారులు, పోలాండ్ డెన్మార్క్ రాయబారులు తప్ప, ఎవ్వరూ హాజరుకాలేదు హంగరీలో రష్యా జోక్యంపట్ల నిరసనగా విరు రాలేదు పైగా ఈజిప్టుపై కల్లోలాన్ని పురస్కరించుకొని, మాస్కోలోని బ్రిటిష్ ఫ్రెంచి రాయబార కార్యాలయాలముందు జరిగిన ప్రదర్శనల ఫలితంగాకూడా, ఈ రాయబారులు రాలేదు

మార్షల్ ఝుకోవ్ యిటా ప్రసంగించారు రష్యా సైనిక సహాయంతో హంగరీ దేశ భక్తులు తిరుగుబాటుదారుల దర్యలకు అడ్డు నిలవగలుగుతున్నారు ఐక్యరాజ్య సమితిలోని సభ్యులతో కలసి ఈజిప్టుపై సాగుతున్న దురాక్రమణను అరికట్టడానికి తగు సహాయం చేయడానికి రష్యా సిద్ధంగా ఉంది పోలియట్ విధానానికి శాంతి మూలకంగా జపానుతో సంధిచేసుకొని, సైన్యాలను తగ్గించుకొని, అణ్వస్త్రాలనిషేధానికి తగు ప్రయత్నం జరపటంతో రష్యా శాంతి వాంఛ వ్యక్తమయింది"

"ఈజిప్టుపై దురాక్రమణను అరికట్టడానికి సమితి తీవ్రదర్యలు తీసుకోవాలి సోవియట్ విధానాన్ని శాంతిని కాంక్షించే ఆసియా యూరప్ దేశాలన్నీ సమర్థిస్తున్నాయి సోవియట్ సమాఖ్య రక్షణకు రష్యన్లు ఎప్పుడూ సంసిద్ధులే"

హంగరీకి చైనా ఆసరా

హంగరీకి చైనా ప్రభుత్వం 8 కోట్ల రూబుళ్లను సహాయంగా ఇస్తున్నట్టు పెకింగ్ వార్త ఈ విషయాన్ని శ్రీ జానోస్ కాదర్‌కు చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై తెలియజేశారు సహాయాన్ని వాడుకొనడంలో మరతులు ఏవీ ఉండవు చైనా ప్రధాని లేఖలో ఇలా ఉంది పోలియట్ సహాయంతో అభివృద్ధి నిరోధకుల విజృంభనం ఆగిపోతుందని ఆశిస్తున్నాము ఈవిధంగా హంగరీప్రజల సోషలిస్టు విధానమూ మానవ రక్షణకు ఏర్పడిన రాజ్యాంగ మునురక్షితం కాగలవు"..

బ్రిటన్ నిరసన

మాస్కోలో బ్రిటిష్ రాయబార కార్యాలయం ముందు జరిగిన ప్రదర్శనలపట్ల బ్రిటన్ తీవ్ర నిరసనను తెలియజేయాలని ఆలోచిస్తున్నటు లండన్‌లో విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు

మాస్కోలోని బ్రిటిషు ప్రతినిధి శ్రీ సెసిల్ పారట్, రష్యా విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ వెరెజిన్ జోరిన్‌కు ముందుగానే తమ నిరసనను తెలియజేశారని, రాయబార కార్యాలయ ఆవరణనుంచి గూండాలను తొలగించాలని కూడా కోరారనీ, విదేశాంగ శాఖ ప్రతినిధి తెలియజేశాడు

పరిస్థితి బ్రిటిష్ ప్రతినిధి చెప్పినంత దారుణంగా ఉన్నట్టయితే, తాము తమ నిరసన చెప్పకొంటామని శ్రీ జోరిన్ అన్నాడట

బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ లండన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ జాకోబ్ మాలిక్‌తో ఈసంఘటనపై మాట్లాడారు

ఫ్రెంచి గందరగోళం

పారిస్‌లో ఫ్రెంచి శాసనసభలో హంగరీ విషయం చర్చకువచ్చి సభ ఇక కార్యక్రమం సాగిందలేక ఆగిపోవలసి వచ్చింది

ఒక సభ్యుడు మాట్లాడటానికి ఉప

(4 వ పేజీ 3 కాలం చూడుడు)

తెమలని పంచాయితీ

సభ్యులే తేలలేదు

(స్వకీయ విలేఖరి)

అమ్మంమెట్టా, నవంబర్ 7. మదిరి కాలాకాలో గత ఏప్రిల్, మేనెలల్లో ఎన్నికలు జరిగి సభ్యులను యెన్నుకునే కార్యక్రమం పూర్తిచేసుకున్న కొన్ని గ్రామ పంచాయితీ పంచాయితీలు ఇంతవరకూ, అధ్యక్షుని యెన్నిక జరగలేదనీ యీ కారణంగా అవి ఏపని చేయజాలని స్థితిలో వుండిపోయాయనీ తెలుస్తున్నది.

ప్రభుత్వం నియమించవలసిన సభ్యుల పటికలు నిర్ణయంకాకపోవడమే అధ్యక్ష యెన్నికలో ఆలస్యానికి కారణమని చెప్పుతున్నారు ఎన్నికైన సభ్యులు సలహాదారుల ప్రభుత్వం కొందరిని నియమించవలసివుంటుంది కలకోట గ్రామంలో యెన్నికైన సభ్యులు, నియమించవలసిన సభ్యులపేర్లను ప్రభుత్వానికి సూచించి యిప్పటికి ఐదువేలు కావస్తున్నది కాని ఆ పేర్లను ప్రభుత్వం ఆమోదించందున అధ్యక్షుని యెన్నిక కలిచిపోయిందనీ, ఇలాగే రానిమాతల, పెద్దమీరవల్లి మొదలైన గ్రామాల్లో కూడా పంచాయితీ అధ్యక్ష యెన్నికలు జరగలేదనీ తెలియవచ్చింది"

సైన్యాలు పుల్లించాలని ఐసెన్‌హోవరు సలహా

కాజేసిన ప్రాంతం వదిలేదిలేదని ఇజ్రాయిల్ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 7: ఈజిప్టు భూభాగం నుంచి ఇజ్రాయల్ తన సైన్యాలను ఉపసంహరించాలంటూ సమితి చేసిన తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇజ్రాయల్ ప్రధాన మంత్రి శ్రీ బెన్‌గూరియన్‌ను నేడు ఇంకోసారి కోరారు

లండన్‌లో బ్రిటిష్ విదేశాంగ శాఖ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ, ఈఉపసంహరణం అతి త్వరగా జరగాలని కూడా బ్రిటన్ ఆశిస్తున్నదన్నారు

లావాదేవీలు!

అయితే గాజా భూభాగం తమదే అని ఈజిప్టు అంటున్నది. మీరు ఇందుకు ఏమంటారు అని అడగ్గా ఆవిషయం తాము ఏమీ చెప్పలేమని, అది కొంచెం లావాదేవీలతో కూడి వున్నదని ఈఅధికారులు సమాధానం ఇచ్చారు.

ఇజ్రాయల్ సేనల ఉపసంహరణ విషయంలో సమితి చేసిన తీర్మానం ప్రకారం ఆసేనలు 1948 యుద్ధ విరమణ పరిహద్దుల లోపలకు వెళ్లిపోవలసి వుంది. బ్రిటన్ కూడా ఇదే అభిప్రాయంలో వున్నట్లు ఈఅధికారులు వ్యక్తంచేసున్నారు

ఇజ్రేల్ ప్రధాన మంత్రి స్పష్టీకరణ

జెరూసలెం, నవంబరు 17 మొన్నటి దురాక్రమణలో తాను ఆక్రమించుకున్న ఈజిప్టు భూభాగాన్ని వదులుకోవాలన్న ఉద్దేశం ఇజ్రాయల్‌కు ఎంతమాత్రం లేదని నేడు విశదం అయిపోయింది

తాము ఆక్రమించుకొన్న 60 వేల చదరపుమైళ్ళ స్థలాన్ని ఇక వగులుకునేది కాదని ఇజ్రాయల్ ప్రధాని

(4వ పేజీ 3వ కాలం చూడుడు)

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

వాల్తేరు, నవంబరు 8 ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం డిసెంబరు 8 వ తేదీన జరుగుతుంది స్వయంగానీ, పోస్టుద్వారాగానీ డిగ్రీలు తీసుకోదలచేవారు నిర్ణీత పత్రాలను పూర్తిచేసి ఈనెల 17 వ తేదీలోగా రిజిస్ట్రార్‌కి అందచెయ్యాలి

సమితిదళం వచ్చే పరకూ కదిలేదిలేదు

బ్రిటిష్ ప్రధాని స్పష్టీకరణ

లండన్, నవంబరు 7: సమితి దళం వచ్చి తమ అధీనంలోవున్న ప్రాంతాన్ని స్వాధీనపరుచుకునేవరకూ, సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు కదలవని ప్రధాని శ్రీ ఈడెన్ పార్లమెంటులో స్పష్టంగా చెప్పారు

సమితి దళంలో బ్రిటిష్ ఫ్రెంచి పటాలాలుకూడా ఉండాలని పట్టు బట్టకుండా ఉంటారా అని కార్మిక సభ్యులు అడగ్గా, అటువంటి వాగ్దానం ఇవ్వడానికి శ్రీ ఈడెన్ నిరాకరించారు

సయిద్ రేవు పట్టణం లో ప్రశాంతంగా ఉందని తమకు వార్తవచ్చినట్లు శ్రీ ఈడెన్ తెలియచేశారు ఆపట్టణం పూర్తిగా తమ అదుపులోకి వచ్చిందనీ, ఈజిప్షియన్ సైన్యం వస్తే రక్షించుకోడానికి అక్కడి బ్రిటిష్ ఫ్రెంచి దళాలు సిద్ధంగా ఉన్నాయనీ చెప్పారు

సయిద్ రేవులో ఆటంకాలను తొలగించడానికి విశేషకృషి చేస్తున్నారని కూడా శ్రీ ఈడెన్ తెలియపరిచారు.

ఈజిప్టు యుద్ధ విరామానికి సమ్మతించినట్లు అతికారరీత్యా తమకు సమాచారం అందలేదన్నారు

విన్నటికోజాన కొద్దిగా అక్కడా అక్కడా తుపాకీ కాల్పులు జరుగుతున్నాయి కాని పరిస్థితి తమ అదుపులో వుందన్నారు

ఎవరైనా దెబ్బ తియ్యాలని చూస్తే తిప్ప బ్రిటిష్ ఫ్రెంచి సైన్యాలు పోరాడవు

ఉన్నచోటునుంచి ముందుకు కూడా వెళ్ళవని శ్రీ ఈడెన్ చెప్పారు

కాని "ఎరిపాలజాపసరాల" దృష్యా సైనికులు కొద్దిగా సయిద్ పట్టణ సర్దుబాట్లుమాత్రం చేసుకోడం అవసరం

4 వ పేజీ 6వ కాలం చూడుడు

ఖమ్మం జిల్లాలో పంటలకు బెడద

శిస్తు మాఫీ తతంగం

ఉపకారంగా ఉండదా?

(స్వకీయ విలేఖరి)

ఖమ్మంపట్టు, నవంబరు 7 ఖమ్మం జిల్లా అంతటా యీసంవత్సర వరిపంట అంచనా వేయలేనంతి దెబ్బతిన్నది

అధికారులు హైదరాబాదు ప్రభుత్వ పటాన్ని అనుసరించి, పంటలు పండని భూములకు శిస్తు మాఫీ ఖిస్తుంది ఇంగు కోసం రైతులు పెటుకునే దరఖాస్తులను తిలఫ్‌మాల్ (పంట నష్టం) దరఖాస్తులంటారు. ప్రతినవంబరు మాసపు జారంలో యీ దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తుంది అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహశీల్దారు తి ఖీ జరిపి తిమ అభిప్రాయాలనిపాపు

పంట నష్టం దరఖాస్తు పెట్టిన రైతు తహశీల్దారు తిఖీ జరిపి పంటను కోయరాదు తిఖీ సమయంలో పంట అంచనా నిమిత్తం పర్వ నెంబర్ ని ప్రాపిదికగా తీసుకుని పరీక్షిస్తారు యకరానికి రెండు బస్తాల ధాన్యం కన్నా తక్కువ పంట రాలుతుందని ఋజువైతే శిస్తుమాఫీ లభిస్తుంది. రెండునుండి మూడు బస్తాల వరకూ కాలితే రెండువంతులు మాఫీ లభిస్తుంది యిక ఆపైన శిస్తుమాఫీ అవకాశం లేదు

పట్టం ప్రకారం కనీసం లిస్తే, యీజిల్లాలో రెక్కడోతప్ప యీ పంట త్సరంలో పంట పూర్తంగా శిస్తుమాఫీ లభించడం దు ష్కరం అని రైతులు తెలుపుతున్నారు తిఖీ సమయంలో అధికారులు పర్వ నెంబర్ అంతటిలోని పంటనూ, స్థితిని పరిశీలించకు నెంబర్ అంతటలో కి పంట మిశ్రమంగా కనిపించేచోట, ఒకటి రెండు గింటలవిస్తీర్ణం తిఖీకి యెంచుకుని, కమతం లో అంతిమేరకోయించి, తేలిన ధాన్యాన్ని తూకం వేయిస్తారు కుంటఒకటికి రెండు బస్తాలు (యకరానికి రెండు బస్తాలు) ధాన్యం రాలితే మాఫీ నిమిత్తం వ్రాయరు పీకు ధాన్యం తూకం వేయించేప్పుడు పచ్చిగా వుండి దంపూలాలు, రెండింటిమీదట రెండు రేకు కావలసినది, అప్పుడు యింకా పొట్టు పతూకం వుంటుంది యింగు మూలంగా రైతులు సరియైన న్యాయం పొందలేకపోతారన్నది విర్వివాదాంశం తి ఖీ అధికారులపైఖరికూడా రైతుపక్షాయానికి కొంతిఆధారం అవుతుంది తి ఖీ పద్ధతిని అలవరుంచి, సమంజస దృష్టితో పరిశీలిస్తే యకరానికి రెండు బస్తాలపంట, పంటగా లెక్కకి తీసుకోరనీ, వ్యవసాయకూలీ ఖర్చులకుందం బరక్కయిది సరి పోతుందనీ, మినహా ఖర్చులూ, రెండువుల కొనగోలూ, శిస్తుచెల్లింపులని రైతులు యేవిధంగా పూరించుకోవడమన్నది చాలా గడ్డు సమస్యగా ఉత్పన్నం అయిందనీ అన్న భావజ్ఞుల ఆందోళన మా గాణి తిరం శిస్తు యీజిల్లాలో సరాసరిన యకరం ఒకటికి పన్నెండుమూటాపాయలూ, పది మూడూమధ్యన వుంటుంది భారీదెత్తున మాగాణిక్యవసాయం సాగించేవారు యీసంవత్సరం తీవ్రమైన యిబ్బందుల పాలు కాక తప్పదని చెప్పవచ్చును జిల్లా వ్యవసాయశాఖ యీసంవత్సరం యెనుపులను అప్పగూపంలో రైతు ఉపయోగానికి క్రమంగా అందించలేక పోయారు గాలా భాగం రైతులు రబాయి పక్ష యెనుపులని బహిరంగంలో పనిచేయలేకపోయారు. ఇదే ప్రజాసోషలిస్టు పక్షం ఆశయాలకు గాని, తీపతి దర్శనలకు గాని తగదు ఎలాంటి విభేదం లేదని ఆమె స్పష్టంచేశారు

పచ్చేఎన్నికలలో ఈమె లోక్ సభకు స్వతంత్రసభ్యురాలుగా పోటీ చేస్తుంది ఈమె 1952 లో ఈపక్షంలో చేరారు

సహకార వారోత్సవాలు

నెల్లూరు

కేంద్ర సహకార బ్యాంకు భవనంలో శనివారం జిల్లా కలెక్టరు శ్రీ మహమ్మద్ మొహిబుల్లా సాహెబ్ అధ్యక్షతను సహకార వారోత్సవం జరిగింది. బహ్వేరు పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతి బహ్వేటి విమలా దేవి పతాకోత్సవం జరిపారు శ్రీ ఎస్ వరసింహారావు ప్రారంభోపన్యాసం ఇచ్చారు శ్రీయుగులు మొహిబుల్లా, ఎస్. పి పాటూరు (జిల్లా పోలీసు సూపరింటెండెంట్), కె సూర్యనారాయణ (సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు), శ్రీమతి టి వసుంధరాదేవి (ఉపాధ్యాయ శిక్షణా కళాశాల ప్రధానాధ్యాపకురాలు) సహకార విధానంపల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు బాలికలు భరతనాట్యం ప్రదర్శించారు

హిందూపురం

పట్టణ సహకార బ్యాంకు భవనంలో ఉత్సవం జరిగింది శ్రీ టి జయకీర్తి పతాకోత్సవం జరిపారు శ్రీ దొంతి భీమయ్య అధ్యక్షతను సభ జరిగింది సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ మనవాలనాయుడు ఉద్యమ ప్రాముఖ్యాన్ని తెల్పారు శ్రీమతి కృష్ణమూర్తి ప్రముఖులు పంపిన సందేశాలను సభలో చదివారు

తిరుపతి

పట్టణ సహకార బ్యాంకు భవనం నుండి ఉదయం ఊరేగింపు బయలుదేరటంతో ఉత్సవం ప్రారంభమైంది కేంద్ర సహకార శిక్షణాకేంద్రంలో ఉద్యమ కార్యకర్తలు సహకార సమితులూ శ్రీ పి రాధాపతి పతాకం ఎగురవేశారు అభిమాన భారతి సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడూ, కేంద్ర వ్యవసాయశాఖామంత్రి పంపిన సందేశాలను సభికులకు తెల్పారు పొయంత్రం శ్రీ వి. ఎస్ వెంకటరాయుడు అధ్యక్షతను సభ జరిగింది శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్ర ఆచార్యులు శ్రీ ఇ కె వారియర్ "సహకార విధానం" మీద ఉపన్యసించారు శ్రీ పి. బలరామిరెడ్డి (బంగారుపేట్ విశ్వ విద్యాలయం పెట్రోన్ సభ్యుడు) సందర్భ సమర్పణంచేశారు ఉత్సవాలు వారం రోజులపాటు జరిపేందుకు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ డి నారాయణయ్య నాయుడు తగిన ఏర్పాటు చేయించారు

తిమ్మరాజుపేట

పశలార్ధ పాడి పశువుల సహకార సంఘం భవన ఆవరణలో ఉదయం సంగీత వాద్యాలతో ఉత్సవం ప్రారంభమైంది. శ్రీ పెంటకోట వీరవాయుడు జండా ఎగుర వేశారు సభికులు సహకారగీతాలు గానం చేశారు పొయంత్రం బహిరంగ సభ జరిగింది వాణాపల్లి, తూరిపాలెం, జానపరం గ్రామాలనుండి సుమారు ఎనిమిది వరసలనుండి ప్రజలు పోజరయ్యారు సభకు శ్రీ పెంటకోట వెంకటరమణ అధ్యక్షతి వహించారు అఖిలభారత సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడూ, కేంద్ర ఆహారశాఖామంత్రి పంపిన సందేశాలను సభికులకు వివరించారు

మడకశిర

తాలూకా సహకార సంఘ ఆధ్వర్యాన ఉత్సవం జరిగింది తిమ్మశీట్టారు శ్రీ నారాయణరెడ్డి పతాకోత్సవం జరిపి ఉన్నత పాఠశాలలో జరిగిన సభకు అధ్యక్షతి వహించారు శ్రీయుతులు కామశాస్త్రి, కాళేశ్వరరావు, ఆదినారాయణమూర్తి "సహకారం" పల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెల్పారు

జగ్గయ్యపేట

విజయవాడ కేంద్ర సహకార బ్యాంకుశాఖ మేనేజరు శ్రీ సుబ్బారావు అధ్యక్షతన క్లబ్బు ఆవరణలో సభ జరిగింది తిమ్మశీట్టారు శ్రీ నాయినాచార్యులు అధ్యక్షతి వహించారు శ్రీయుతులు కామశాస్త్రి, కాళేశ్వరరావు, ఆదినారాయణమూర్తి "సహకారం" వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెల్పారు

జగ్గయ్యపేట

విజయవాడ కేంద్ర సహకార బ్యాంకుశాఖ మేనేజరు శ్రీ సుబ్బారావు అధ్యక్షతన క్లబ్బు ఆవరణలో సభ జరిగింది తిమ్మశీట్టారు శ్రీ నాయినాచార్యులు అధ్యక్షతి వహించారు శ్రీయుతులు కామశాస్త్రి, కాళేశ్వరరావు, ఆదినారాయణమూర్తి "సహకారం" వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెల్పారు

అద్వైత భావానికి ఉత్తమ సాహిత్యరూపం

పోతన భాగవత వైశిష్ట్యం

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, నవంబరు 8 "తెలంగాణము, రాయలసీమ, మధ్యాంధ్ర జిల్లాలను చూడండి ప్రజలకు తమ సంస్కృతికి సంస్థారక అఖిలాంధ్ర సంస్కృతి వికాసమునకీ మూడును పరిసమానముగా దోడ్పడినవి ఛాయాంధ్ర ప్రదేశ్ స్వరూపాన్ని నిశ్చయముతో ప్రతిపాదించినవి" అని పేడిపట ఆంధ్ర భాగవత సహోపాధ్యాయుల్లో ప్రసంగిస్తూ శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ అన్నారు

ఈ ఉత్సవాలను, ఆంధ్ర సారస్వత పరిషత్తువారు ఆంధ్ర ప్రదేశాతిరేకం సందర్భంలో ఏర్పాటు చేశారు.

పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ కొలుపుల్లి రామానుజరావు అధ్యక్షతన సమావేశం జరిగింది శ్రీ సోమశేఖరశర్మ, ఆంధ్ర మహాభాగవతిని కర్త పోతన జన్మస్థానము, చరిత్ర, సమకాలికుల గూర్చి ఇట్లా అన్నారు "తెలుగుజాతి కొక సరూపమైన ధర్మ ప్రతిపత్తి ఉన్నదనుటకు సంస్కృతికి రూపురేఖలు దిద్దిన ఉద్గ్రంథములు రామాయణ, భారత, భాగవతములు, ముద్రితములై అధ్యక్షతనుగ ప్రచారములోనున్న గ్రంథములలో భాగవతానుసరణ భాగవతానుసరణ, కవితా గౌరవము నను ప్రశస్తి గాంచినది ఒకనిండకం లేదు వించియుండవేమో బాగవతాన్ని బహుళప్రచారము గలది పైనడిపిన మూడు గ్రంథములే ఏవిలో భారత రామాయణములు మూడవ పొడవైనవులు కాకి విషయములను, నాటకీ విషయములను, ధర్మధారణను బోధించి, ఆంధ్రజీవితమును తీర్చిదిద్దుట కుపకరించినది భాగవతి మూడుమ్మడి ధర్మమార్గ ప్రదర్శకమై మానవ జీవితమును తరింపచేయుట ధ్యేయకల్పధ్రువమను సత్యజనీవము, శౌర్యశాలి, శౌర్య దైవిక ప్రయోజనముల ఇతివృత్తములకల గల మూడు గ్రంథములలో ఏ యొక్కటియు, ఏకకవిచే, ఏకకాలమున, ఏకధాటిని రచింపబడకపోవుట ఆశ్చర్య, విషాదకరమైన విషయము ఆంధ్రభాగవతిని బమ్మెర పోతన కృతిమని ప్రసిద్ధియన్నను దీనిలోని కొన్ని కొన్ని భాగములను విలినందల వారయ, ఏ య్యారి సింగయ గంగయ లు రచించి రను విషయము ఎల్లరకును విదితమే. అయిను భాగవతి మునకు ప్రశస్తి వచ్చినది పోతనా మాత్యుని మధురభక్తిరస పరిపుష్ట రచనమువలన నే

ఆంధ్రజాతికి శుభోదర్క మైన ఈ నుంగళ్ళ సమయమున రాజధానియైన ఈ హైదరాబాదు నగరమునందు ఆంధ్ర సారస్వత పరిషత్తువారు పరమభక్తాగ్రగణ్యుడైన పోతన మహోత్సవ నిరతి శ్రీమద్భాగవతి ప్రవాహ మహోత్సవ పత్రికా ప్రకటనను పాగింపదలపెట్టుట తెలంగాణపు తెలుగువిద్వత్తు మీకే చెల్లినది.

దరిద్ర రక్షణీయమైన పేలవిండి వంటిది. ఇతరాంధ్రకవుల విషయమున వలెనే పోతనగారి విషయమునను మనకు తెలిసినది స్వల్పము తెలిసినట్లు పోతనగారు శ్రీమదాంధ్రభాగవతిమలో తమవంశము గురించి భక్తిగౌరవపురస్సరముగ సంస్కరించుకున్న విషయము మే ఏది తెలిసినను ఏది తెలియ కున్న సు, పోతన జన్మించినతోడనే తెలుగు జీవనములో భక్తికల్పలతిక మొగ్గతొడిగి పూవులు పూచి ఫలము విషయము మాత్రము భాగుగా తెలియును శ్రీరామచంద్రుని కరుణాకటాక్షము పొందిన భాగవతిమను జాహారముగానొంది తెలుగు వారి మనఃకవాటములలో భక్తివిజయములు పెదజల్లిన హరిభక్తుడు పోతన మధుర భక్తి ప్రధానమైన కవితనములు తెలుగు లోకమెచ్చినది పోతనగారి మహాభాగవత తాత్పర్యమును తెలుపుతూ

పోతనామాత్యుడు మహాభాగవత రచనమునకు పూనుకొనుటకి తెలంగాణములో వైష్ణవమతమిమ ముమ్మరముగా జ్యాపించినది ఇట్లనుటచేత తెలంగాణములో వైష్ణవమతదిపరమ లే నేలేదను భావము పొయాము కాదు వైష్ణవము బాగా పొకుక్కల కొలము నుండియను నున్నది పెన్న శిలాలయములు తెలంగాణము ఎన్నో వగానుండెను అయినను కాకతీయుల కాలములో శైవమెట్లు రాజమతమై బహుదరపాత్రమయ్యెనో యదేవిధమున వైష్ణవము రాజమతమై గొప్పజ్యాపిపొందినది. వైష్ణవము విజయనగరాధీశ్వరుల కాలములో బలె తెలంగాణమున అమితజ్యాప్తి నందినది రాచకొండ, శబరకొండ రాజ్యాధిపతులైన పద్మనాయకులకాలములో పోతనగారి భాగవత రచనకి వైష్ణవమతి జ్యాప్తి మరియు ప్రోత్సాహక మయ్యి నేమో

పోతన్నగారి జన్మస్థలము, కాలము, వంశపూర్వజీవితము విషయములన్నీ పద్యజీవి ఆయన వంశ గోత్రాదికములను గూర్చి భాగవతములో పోతన్నగారే చెప్పుకున్నారు గనుక వివాదము లేకుండా పోయినది తండ్రి పేరును, అగ్రజుని పేరును పోతన్నగారు శివధ్యాన తత్పరులే! అట్లని శివపునివాద భక్తిలేని వారుకారు

శ్రీ మదాంధ్ర మహాభాగవతావతరణమును గురించి పోతనగారే తమ గ్రంథమున తెలిపియున్నారు కథా ప్రపంచ విరచనా పటుతాలుడై ఒకవాటి పోమా పరాగకేళులను గంగకు జని క్రుంకులిడి తిన్నదీ పులిన తీలంబున సుఖాసీనుడై ధ్యానాయత్త చిత్తుడై కించి గగ్గీలితి లోపలనుడైయున్న సమయమున శ్రీరామచంద్రమూర్తి కన్నులకు గానబడి పేరు పెట్టి తిన పేరి భాగవతంబు తెనుగు పేయుమనియును, నాన భవబంధములు తెగువనియును నానతిచ్చి యంతర్హితుడయ్యెనట తరువాతి కొన్ని దినంబులకు ఎకశిలానగరమునకు జనుదెంచి అందు "గుడవని బుర బంగు జనవాసజాతుడై" పోతి కవింద్రుడు భాగవతి రచనమునకు పూనుకొనెను బమ్మెరయిని ఇంటి పేరు యుండుటవలన పోతి పూర్వుల నివాస స్థలము బమ్మెర గ్రామమైయుండి వలెను బమ్మెర యనునది ఓరుగల్లు సెంటిమన్నదినియు, ఆ గ్రామమునందు కొండిశ్వర గోత్రులగు నియోగుల కుటుంబము నాకు పోతనామాత్యుడు తమ వంశమునాడాని చెప్పకొనుచున్నారనియు, ఈ బమ్మెరలో పోతిరాజు గద్దెనను జాలుకు స్తంభాలు పోతిన స్థల మింకటి కలదనియు శ్రీ శేషాద్రి రమణ కవులు జ్ఞాపియున్నారు కాని ఏకశిలా నగరము ఓరుగల్లు అనియును, గంగ గోదావరి యనియు నిరూపితి మైనగాని బమ్మెర యాదియేనని స్థిరపడగా ఏకశిలానగరము రేణి, గంగయేది అను విషయమున కొంత కొలమునకు పూర్వము కొమ్ములంతిరిగిన పండితులలో ప్రచండ వాదోపవాదములు చెలరేగినవి. ఏకశిలా నగరమన్నది కడప జిల్లాలోని ఒంటిమిట్టయని కొందరును, తెలంగాణము లోని ఓరుగల్లని కొందరును, గంగ గోదావరియేనని కొందరును ఆశీర్యులు పెంచుకొనిరి, ఆ వాద ప్రతివాదము కాలాకాలమునకరకు తీరనిదిగా మహా మేధావి, పరమ పూజ్యులను అయిన కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు న్యాయమూర్తివలె తీర్పు చెప్పియున్నారు ఏకశిలా నగరమన్నది కాకతీయుల రాజధానియైన ఓరుగంటికే రూఢియైన పేరని కొరవి గోపరాజు కృతమైన సింహాసన ద్వాత్రింశికలోని పద్యాలవలన స్పష్టమగుచున్నది ఈ గ్రంథమందలి మరొక పద్యముకూడ గంగ గోదావరియే విరూపరుగుచున్నది.

ఆంధ్ర మహాభాగవతము కాకతీయ రుద్రదేవజయ, భూగిరి సింగడకమలను పోతనామాత్య ప్రణీతములను ప్రసిద్ధి కలదు వీరభద్ర విజయమందలి రచనకు అదేవిధముగ భూగిరి సింగడకమందలి శేలిని భాగవతమునందలి రచనకు, శైలికి వ్యత్యాసము కలదు అంతిమాత్రమున మొదటి రెండు గ్రంథములు పోతన క్రాయలేదని చేసినమ్మజాలనను అని ఆయన తొలిరచనలు కావచ్చును

ఇక పోతనామాత్యుని కాలము దీనిని నిర్ణయించుటకు నికరమైనవి కాకపోయినను మూడాధారములున్నవి కొండవిటి పెదకొమటి వేమారెడ్డి యాస్థానమునందు విద్యాధికారిగా నుండిన శ్రీ నాథకవి సార్వభౌముడు పోతన్నగారికి సమకాలికుడును, కాన సురకవియనని చెప్పి గాథలు దండుటవలన శ్రీనాథునికాలమునను సరించి పోతనగారి కాలమును నిర్ణయించుట యొక పద్ధతి రాచపీనగధూపాలని కాలమునుబట్టి పోతనగారి కాలమును నిర్ణయించుట మరొక పద్ధతి బమ్మెర పోతనగారి ప్రపౌత్రులైన శేషకవి మల్లకవులు రచించిన జాహ్నవీ పరిణయము నను సరించి కాలనిర్ణయము చేయుట మరొక పద్ధతి వీనిలో మొదటిదానినిబట్టి పోతన కాలనిర్ణయము చేయబూనుట ప్రమాద భూయిష్టమైనది ఎలనగ వరంగల్ పచ్చుచున్న గాథలను ప్రమాణములుగ నిశ్చయించలేము. ఇక జాహ్నవీ పరిణయ కృతి ననుసరించి పోతన కాల నిర్ణయము చేయు విషయమునుగురించి యాలోచింతము పోతనామాత్యుని ప్రపౌత్రులైన శేషకవి మల్లకవులు తమ కృతిని గురిజాల చిన్నమల్లప పోమయాజి కంకితి మిచ్చిరి. ఈ చిన్నమల్లప పోమయాజి ప్రపౌత్రుడైన పార్వతీశ్వరుని కుమారుడు వీర మంత్రిత్ర పోమూరి పెద రామామాత్యుడు భాత సంవత్సర ఆశ్వయుజ బహుళ దశమి పోమవారమునాడు జాహ్నవీ పరిణయమునకు ప్రతి వ్రాసియిచ్చెను భాత ఆశ్వయుజ బహుళ దశమి పోమవారమునకు పరియొక ఇంగ్లీషు తేదీ 1756, అక్టోబర్ 18 వ తేదీ పోమవారమైనది దీని ననుసరించి తిరమునకు 25 లేక 30 సంవత్సరముల చొప్పున వీరమంత్రి నుండి చిన మల్లప పోమయాజి వరకు లెక్కించిన చో ఆతనికి జాహ్నవీ పరిణయము కృతి యిచ్చిన శేషమల్లకవుల కాలము తెలియగలదు వీరికాలము తెలిసిన పిదప తరమున కా పద్ధతిని లెక్కకట్టి వారి ప్రపౌత్రులగు పోతనగారి కాలమును నిశ్చయింపవలసి యుండును ఈపద్ధతి మాచి చో పోతనగారు క్రీ శ పదుగొనవేల శ యుతిరార్థము లోని వాడనును ఇక రావు సింగధూపాలని కాల నిర్ణయము చేయబూనినను ఇంచుమించుగ పోతన ఆ కాలమునకే వచ్చును.

ఎటుల మెప్పించెనో నన్ను పింక మీద
రావు సింగ మహీపాలు ధీనిధాలు
నిండు కొలువున నెలకొనియుండి నీవు
పశల దుర్గుణ నికురంబ కారదాంబ

అని శ్రీనాథుని పార్శ్వభాగుడు కారదను ప్రారించినది ఈ పర్వజ్ఞ సింగ భూపాలుని ఆసానమునకు వెళ్ళిన శ్రీనాథుడు అందువలన శ్రీనాథుడు కూడా పోతి నామాత్యకవీంద్రునికి పరుకొలికుడే అయితే అతనికంటె కొంచెము పెద్దవాడేమో కాని అతడు పోతన్నగారి భావనరిది అని చెప్పుట కాధారాలేవీ లేవు. వారిద్దరు బావబావులని చెప్పుగాథలన్నియు పుక్కిటి పురాణము లనియే నా నమ్మకము.

పోతనామాత్యుడు మహాభాగవతిము పండ్రెండు స్కంధములను పూర్తిగా రచించెనియు వందు కొన్ని భాగము లత్స్నము లగుటచే విలినందల వారయగలు వాని పూరించినియును చెప్పుగురు ప్రకృతి ముపలబ్ధమగు భాగవతిములో ఏకాదశి, ద్వాదశి స్కంధములు విలినందల వారయ కృతి ములు మచ్చరు స్కంధము ఏ బ్యారి సింగన విరచితము ఇక పందము స్కంధము వందలి ప్రసూత్యాన్వాస, తృతీయాన్వాసములు గంగన కృతములు

భాగవతిమును రచించుచుండగనే పోతన లోకాంతరగతుడై యుండునని నా యూహ ఏకాదశి ద్వాదశి స్కంధముల వాయన రచింపనే లేదా యని, అందువలనే భాగవతి సంపూర్ణార్థము పోతనామాత్యుడే రచించి యుండవలెను. దీనిలో పందము, షష్ఠ స్కంధములు ఉత్పన్నములగుటకు ప్రాయకముగా ఆనాటి రాజకీయపరిస్థితులే కారణమై యుండవచ్చునని నే నూహించుచున్నాను

పోతనామాత్యుని కవిత్వము అతి మృదుమధుర పదసంఘటితమై శబ్దాలంకార పరిశోభితమై పిలలకు బిందోపర్చుచు అనుదానందము కలిగించుచుండును తెలుగుదేశములో ఆంధ్ర మహాభారతిమును జదువనివారుండ జాలరు నుండవచ్చును గాని ఆంధ్ర మహాభాగవతిమును జదవనివారు చదువ శక్తిలేని వారిలో అరుదు "

పరిషత్తు కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావు పందవ సమర్పణ చేశారు.

అ. భా. కాంగ్రెసు కలకత్తా సమావేశం

శ్రీ నెహ్రూ, తదితర నాయకుల ప్రయాణం

ఢిల్లీ, నవంబరు 8: అఖిలభారత కాంగ్రెసు సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రేపు ఇక్కడినుండి కలకత్తా వెడుతున్నారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్, కార్యవర్గులు శ్రీ ఢిల్లీమన్నారాయణ, శ్రీ యం. యం చౌదరి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ జి ఆర్ నందా, శ్రీ ఖండూభాయ్ దేశాయ్, శ్రీ జగజ్జీవన్ రామ్ రేపు ఉదయం బయలుదేరి కలకత్తా వెడుతున్నారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కేరళ గవర్నరుగా నియమితులైన డాక్టర్ బూరుల రామకృష్ణారావు కూడా యీ రాత్రి కలకత్తా బయలుదేరి వెళ్లారు.

పాకిస్తాన్‌లో అఫ్ఘాన్ ప్రధాని పర్యటన

కరాచి, నవంబరు 7: ఈ నెల 24 వ తేదీనుంచి డిశంబరు నెలాఖరు వరకూ ఆఫ్ఘనిస్తాన్ ప్రధాని మహమ్మద్ దావూద్ ఖాన్ పాకిస్తాన్‌లో పర్యటిస్తారని పాక్ ప్రభుత్వం ప్రకటించింది శ్రీ ఖాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం ఆహ్వానించింది

పంజాబు మంత్రివర్గ విస్తరణకు అనుమతి

ఢిల్లీ, నవంబరు 7 పంజాబ్ రాష్ట్ర మంత్రివర్గాన్ని 12 వరకూ పెంచడానికీ, ఎనిమిదిమంది ఉపమంత్రులను నియమించడానికీ కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆమోదించింది.

అసియాపిల్లల ఆరోగ్యరక్షణ

2747 వేల డాలర్లు వినియోగం

సింగపూర్, నవంబరు 7: ఆసియా దేశాలలో పిల్లల ఆరోగ్య పథకాలకు 2747 వేల (అమెరికన్) డాలరు వినియోగించడానికి విశ్వరాజ్యసమితి పిలలనిధి కార్యవర్గం ఆమోదించింది ఈ మొత్తాన్ని ఆఫ్ఘానిస్తాన్ నుంచి, ఇరాక్ వరకు మొత్తం 14 ఆసియా దేశాలలో ఖర్చు పెడతారు

ఇందులో భారత ప్రణాళికలకు 204 వేల డాలర్లు లభిస్తుంది.

ఆకాశవాణి

శనివారం నవంబరు 10

విజయవాడ

ఉ॥ 6 50 ప్రార్థన 6 55 ప్రసార విశేషాలు 7 తెలుగు వా 8 ఆంగ్ల వా ము॥ 1 వనితావాణి 1 30 (రి) 1 40 హిందీ వా 1 50 తెలుగు వా

పా॥ 5 30 షేక్ హుసేన్ సాహెబ్-నాదస్వరం 6 పాటల ప్రకటనలు 6-05 (పాంతియ వా 6-15 (గానం॥ కార్యక్రమం మహిమాన్వితులు - త్యాగరాజ (ప్రసంగం) బి రమచంద్రరావు కవి శ్రీ శాంతి-వెంకటాచలం 7 తెలుగువా 7 15 జానపదగీతాలతో కూర్చిన రూపకం 7 30 మానవసమతి ఆధునిక ప్రభుత్వముల సంస్కరణ కృషి (ప్రసంగం) 7 45 ఫీలిం గీతాలు (రి) 8 తిరుమల రామలక్ష్మి 8-30 రేడియో న్యూస్ రీల్ 8 45 జానపదరం షేక్ హుసేన్ సాహెబ్ 9 ఆంగ్ల వా 9-15 ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం, 11 ప్రసార సమాప్తి

మద్రాసు (ఎ)

ఉ॥ 6 50 ప్రార్థన 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్య సమ్మేళనం 7-15 తమిళ వా॥ 7 30 దిండిగల్ రత్నం రి 8 45 ఉదయకిరణ్ 7 15 తమిళ వా॥ 7 30 తమిళ ప్రసంగం 8-45 నీలం చెల్లంయ్యంగార్, వి గోవిందస్వామిబాయర్ — వయలిన్, పాలఘాట్ మణిఅయ్యర్ — మృదంగం 9 పాశ్చాత్య సంగీతం (రి) 9 30 తమిళ వారికథ 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 బొమ్మరిలు 8 ఆంగ్ల వా

మ॥ 1 గీతమాలిక 1-30 ఆంగ్ల వా 1 40 (రి) 1 50 తెలుగు వా 2 నీలం 2-15 పిలలకు (రి)

పా॥ 5 పిలలకు (ఆం) 5-30 ఎ పలికె ఆంగ వా 6-5 (పాంతియ వా 6 15 (గానం కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 జానపద గీతాలతో కూర్చిన రూపకం 7 30 మానవసమతి ఆధునిక ప్రభుత్వముల సంస్కరణ కృషి (ప్రసంగం) 7 45 సుగమ సంగీత్ 8 తిమళ వాణిక 8-30 రేడియో న్యూస్ రీల్ 8 40 జంత్రి సమ్మేళనం 9 ఆంగ్ల వా 9 15 మద్రాసు రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ఆంగ్ల ప్రసంగం) 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం 11 ప్రసార సమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6 50 సుప్రభాత్ 7 తెలుగువారలు 7 15 ఎం సీతి 7 45 కన్నడ మున వా॥ 8 ఆంగ్లమున వా॥ 8 15 హిందీలో వా॥ 8 30 భజన్ 8-45 సుగమ సంగీత్

మ॥ 12-30 (రి) 12 50 మరాఠీలో వారలు 1 (రి) 1 50 తెలుగున వా

పా॥ 5-30 గంధర్వ సరసయ్యా-గీతావళి 5-40 స్థానక ప్రకటనలు 5 45 కరాటక సంగీత పాఠం 6 కన్నడ మున వా॥ 6 30 (గానుసీను మరాఠీ రాష్ట్రీయము (ప్రసంగం) గీతావళి గంధర్వ సరసయ్యా 7 తెలుగున వా॥ 7-15 (గానుసీను ఆయిల్ ఇంజన్‌లు - బాటి నిర్వహణ (ప్రసంగం) గీతావళి గంధర్వ సరసయ్యా 7 30 ఉర్దూలో ప్రసంగం 7-45 గీత్ 8 రెండవ ప్రణాళికలో ఉద్యోగాలు - విద్యార్థులకు (ఆంగ్ల ప్రసంగం) ఎం అబుల్ కాదర్ 8 15 వాద్యగోష్ఠి 8-30 రేడియో న్యూస్ రీల్ 8 40 డి కె పట్టమ్మాళ్ (రి) 9 ఆంగ్ల మున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 అ॥ భా॥ సంగీత కార్యక్రమం 11-00 ప్రసార సమాప్తి

కాశ్మీర్ రాజ్యాంగం

శాసనసభలో బిల్లుద్వారా సవరణకు అవకాశం

శ్రీనగర్, నవంబర్ 7: రాష్ట్ర శాసనసభలో ఒకబిల్లును ప్రవేశపెట్టటం ద్వారా, కాశ్మీర్ రాజ్యాంగాన్ని సవరించేందుకు అవకాశంకల్పించే ఒక నిబంధనను రాజ్యాంగసభ యీ వారం ఆమోదించింది

మూడింట రెండువంతులకు తక్కువ కాని సంఖ్యాబలంతో, ఉభయసభలు బిల్లును ఆమోదించిన తరవాత సదర్-ఇ-రియాసత్‌కు దీన్ని సమర్పిస్తారు వీరి ఆమోదం లభించిన మీద ట, రాజ్యాంగం సవరణ జరుగుతుంది

ఆంధ్ర ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 8: ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపక ఈ సంవత్సరం సెప్టెంబరు - అక్టోబరు మాసాలలో జరిగిన ఇంజనీరింగ్ ప్రథమ పరీక్షల ద్వితీయ విభాగంలో దిగువన విద్యార్థులు కృతకృత్యులైనట్లు రిజిస్ట్రార్ ప్రకటించారు

(I) సివిలియన్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ ప్రథమశ్రేణి ఎవ్వరూ లేరు

ద్వితీయశ్రేణి 192 మాత్రమే

(III) సివిలియన్‌లో ఉత్తీర్ణులు: 194 196 199 200 203 204 207 209 210 211 212 217 219 220 234 247 258 258 260 266 267 270 271

(II) అప్లైడ్ మెకానిక్స్‌లో ఉత్తీర్ణులు: 194 195 211 212 219 220 221 226 230 234 237 టు 241 244 247 249 258 262 264 266 269 -70 272 టు 276

(II) సివిల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు 195 196

(II) మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు: 194 195 196 199 203 207 273 274

(II) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు 194 195 196 198 202 217 226 227 229 234 238 251 261 168 269 271 278 275

పర్వేఇంగ్‌లో ఉత్తీర్ణులు: 194 195 196 198 212 222 227 228 230 233 235 247 258 260 265 274 276.

సివిల్ ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లో ఉత్తీర్ణులు 194 195 196 215 228 233 234 259 269 276

మెషిన్ డ్రాయింగ్‌లో ఉత్తీర్ణులు: 194 198 199 203 213 221 224 228 233 236 239 245 248 250 251 252 254 255 263 264

ఎస్టిమేటింగ్‌లో ఉత్తీర్ణులు: 194 196 198 199 202 206 216 టు 219 223 225 227 230 233 237 239 242 243 245 246 252 254 టు 257

వర్క్‌షాప్‌లో ఉత్తీర్ణులు: 194 195 196 233 271

191 193 201 214 నెంబరుగల విద్యార్థులు ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

గుగ్గిలిలో ఇద్దరి మరణం

శ్రీకాకుళం, నవంబరు 4: పర్వన్న పేట తాలూకా గుగులి గ్రామంలో బరాటం వెంకటప్పయ్యనాయుడు, ఇనుముల ముత్

తప్పులు దిద్దుకొనడం సహకారోద్యమం

సహకరించి పనిచేయడం అవసరమని హితవు

హైదరాబాద్, నవంబరు 6

"సహకారోద్యమం ఎలా ఉన్నదంటే తప్పులు చేసి దిద్దుకుంటున్నట్లున్నది. రెండు ప్రాంతాలు కలసి పోయాక అక్కడ వెలుగు ఇక్కడ, ఇక్కడ వెలుగు అక్కడ ప్రసరించి, ఈ ఉద్యమం ఇతోధికంగా వ్యాప్తి చెందగలదనీ, ప్రజలకు సుఖశాంతులను ఇవ్వగలదనీ ఆశిస్తున్నాను" అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విస్తృతాయుంత్రం రాష్ట్ర కేంద్ర సహకార సంఘం ఆధ్వర్యాన జరిగిన అంతర్జాతీయ సహకార వారోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు. మంత్రి శ్రీ మొహిదీనవాజ్ అధ్యక్షత వహించారు.

శ్రీ బోడాటి జానకిరాము స్వాగతమిచ్చారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు "సహకారం లేకపోతే ఏ కార్యక్రమమూ సరిగా జరగదు. సహకారభావం పెంపొందించి ఇప్పటికే ప్రతంచంలో వ్యక్తులమధ్య, జాతులమధ్య, దేశాలమధ్య సద్భావం విలసిల్లగలదు. అభ్యుదయం సాధ్యం గాగలదు. సహకారముంటే పట్టణాల్లో జరిగే అభివృద్ధి అయిదేళ్లలో పూర్తి కతుతుంది. మద్రాసు ఆంధ్ర ఈ ఉద్యమంలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ గతంలో చేసిన తప్పు దిద్దుకుంటున్నాము. ప్రయోగ ఫలితాలు, గ్రామీణాభ్యుదయాలు పెడుతున్నాము. పడిచేవాడే పడతాడు అల్లాగే పనిచేసే వారికి తప్పులు చేస్తారు. సహకార ప్రకటనలో పరోక్షనిరాకరణ కూడదు. ముందు స్వారాన్ని చంపుకొని పరస్పర సహకారానికి పాటుపడాలి.

ఉద్యోగులు ఉద్యోగితరులకలసి పనిచేయాలి, ఇక తెలంగాణా ఆంధ్రవారు గారు. సహకార వ్యవస్థనించి సామ్యవాద వ్యవస్థ సాధనకు మనం వచ్చినా సహకారం లేదనే ఏదీ సాధించలేము. సుఖశాంతి, విముక్తి, పెరగాలి. లాంఛనంగా ఉత్సవాలు జరపడం నిరర్థకమేమో అనిపిస్తోంది. ఇట్టి ఉత్సవాలు మనం చేసిన కార్యక్రమాన్ని సమీక్షించుకొని ముందుకు దీక్షతో పనిచేయడానికి ప్రతిజ్ఞ తీసుకోవాలి. కష్టించుట్లతో మనం పనిచేయాలి"

సభాధ్యక్షులు సహకారోద్యమ అమూల్యాత్మకతను వివరించారు. మంత్రి శ్రీ మదనమోహన వరప్రసాదరావు, శ్రీ మాధవరావు అప్పారీ, శ్రీ నుసీలాయ్, శ్రీ జాలిలాల్ గోపాలకృష్ణయ్య సహకారోద్యమ ప్రాశస్త్యాన్ని చెప్పారు.

సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యం జాయిదు సహకార పత్రికా ప్రచురణాన్ని పదిని విడుదల చేశారు. సంగీత విశారద ప్రదర్శన జరిగింది. శ్రీ కోడాటి జానకిరామారావు గారు సందర్శనం చేశారు. (స్వ వి)

హైదరాబాదు విభజన చెల్లదు

హైకోర్టులో మళ్ళీ దరఖాస్తు

హైదరాబాదు, నవంబరు 7

"రాజ్యాంగంలో నిర్దిష్ట విభజన ప్రకారం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం రాష్ట్రాల స్వరూపాన్నే కెడగొట్టి, చిన్నాభిన్నం చేసే అధికారం లేదు. పార్లమెంటు పరిధులను చిన్న చిన్న నియోజకవర్గాలు చేసే అధికారం మాత్రమే ఆ విభజన ఇస్తున్నది. 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం రాజ్యాంగానికి విరుద్ధం అందువల్ల హైదరాబాదు రాష్ట్ర విభజన రాజ్యాంగం ప్రకారం చెల్లదు" అని శ్రీ శ్రీనివాస్ తెచ్చిన 'రిట్! దరఖాస్తును ఈ రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసుకున్నారు.

"ఒక చట్టం చెల్లుతుందా చెల్లదా అనే విషయానికి సంబంధించిన దరఖాస్తు కనుక ఇందులు సంబంధించిన కొన్ని కోర్టులన్నీ తీసి ప్రధాన న్యాయమూర్తి వద్ద దాఖలు చేయవలసిందిగా" న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ రాజు ఆదేశించారు.

న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ రాజు ఎదుట దరఖాస్తుదారు శ్రీ సి శ్రీనివాస్ స్వయంగా వాదించారు. దరఖాస్తుదారుని వాదన ఇట్లా ఉన్నది "హైదరాబాదు రాష్ట్ర విధిజనబల్ల సమం సంతోషించిన పొరుగు గా, ఈ దరఖాస్తు తెస్తున్నాను తీసుకు గల స్వంతి హక్కుల ప్రకారం హైదరాబాదు రాష్ట్ర తన వాదు ఉండుటు న్నది. హైదరాబాదు రాష్ట్రం శాసనసభలో కలిసిపోలేదు. ఇంతవరకూ ఉంటూ వచ్చిన పద్ధతిలో, స్వరూపంలో ఇక ముందుకూడా అధికారం న్యాయచట్టం ప్రకారం మూచినా, రాజకీయాలు, ధర్మం ప్రకారం చూచినా హైదరాబాదు రాష్ట్రానికి ఉన్నది. అందువల్ల ఈ రాష్ట్రాన్ని విభజించవలసిందిగా నిర్దేశించే అధికారం హైదరాబాదు, ఆంధ్ర, మైసూరు, బొంబాయి రాష్ట్ర శాసనసభలకు గాని, పార్లమెంటుకుగాని లేదు. హైదరాబాదు రాష్ట్రాన్ని విభజించడానికి దోహదమిచ్చే శాసనాలు చెల్లవు భారతదేశంలో ఒక భాగంగా హైదరాబాదును రాజ్యాంగం గుర్తించింది"

"రాజ్యాంగం నిర్దిష్ట విభజన ప్రకారం రాష్ట్రాలను విభజించి, చిన్నాభిన్నం చేసే అధికారం లేదు. పేరు మార్పులూ, పరిధుల వివరణలవంటివి మాత్రమే ఆ విభజన ప్రకారం చేయవచ్చు కనుక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం చెల్లనేరదని ప్రకటించవలసిందిగా కోరుతున్నాను"

ఇటువంటి దరఖాస్తును లోగడ హైకోర్టు తీసివేసింది కనుక ఇప్పుడు ఈ దరఖాస్తును దాఖలు చేసుకోరాదనే ఆక్షేపణను న్యాయమూర్తి లేవనెత్తారు అసలు ఇప్పటి దరఖాస్తును ఏ విధంగా సమర్థించేది విచారించవలసిందిగా న్యాయమూర్తి కోరారు అతిరువాతి దరఖాస్తు మంచి చెడులను విచారించ వస్తున్నారు.

దరఖాస్తులో హైదరాబాదు ప్రభుత్వాన్నీ, ఇద్దరు తప్ప మిగతావారి పరూ ఇప్పుడు అధికారంలో లేని మంత్రులనూ ప్రతివాదులుగా దరఖాస్తుదారు పేర్కొన్నారని న్యాయమూర్తి ఆక్షేపించారు.

హైదరాబాదు రాష్ట్రం ఉన్నదనే తక వాదన అని దరఖాస్తుదారు చెప్పారు. హైకోర్టు ఇప్పుడు అవిషయాన్ని విస్తరించుకున్నారు.

హైదరాబాదు ప్రభుత్వమూ, ముఖ్యమంత్రితో సహా ఎవరివిధి మంది హైదరాబాగు మంత్రులూ, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి బి జనరింగరావు ఈ దరఖాస్తులో ప్రతివాదులు

ఒక చట్టం చెలుతుందా, చెల్లదా అనే విషయానికి సంబంధించిన దరఖాస్తులను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విభజన ప్రకారం ఇద్దరు న్యాయమూర్తుల హైకోర్టు విభాగానికి దాఖలు చెయ్యాలంటూ పై విధంగా న్యాయమూర్తి ఆదేశించారు.

గుంటూరులో వైద్య ప్రదర్శనలు

గుంటూరు, నవంబరు 6: ఇటీవల రెడ్ క్రాస్ సంఘ ఆధ్వర్యాన వైద్య కళాశాల ఆవరణలో ఐదు రోజుల పాటు వైద్య ప్రదర్శనలు జరిగాయి

వైద్య శాస్త్రానికి సంబంధించిన అనేక విషయాలు ఈ ప్రదర్శనలలో చూపించారు. బగు రోజులలో కలిసి సుమారు పయ్యిమంది చెత్తరు పరీక్ష చేయించుకున్నారు. ప్రదర్శనల వివరాలు, వ్యాధుల వివరాలు తెల్పే కరపత్రాలు స్వల్ప మూల్యానికి విక్రయించారు.

పెదపూడిలో స్త్రీల చేతి పరిశ్రమల కేంద్రం

తెనాలి, నవంబరు 5 ఇటీవల పెదపూడి గ్రామంలో మహిళా సంఘ యాజమాన్యాన పెద్ద కొత్త స్త్రీల చేతి పరిశ్రమల కేంద్రానికి జిల్లా మహిళా సంక్షేమ సంఘ కార్యదర్శి శ్రీమతి కొండా పార్వతీదేవి ప్రారంభోత్సవం జరిపారు

సభకు డిప్యూటీ కలెక్టరు శ్రీ కె సత్యనారాయణ అధ్యక్షత వహించారు మహిళా సంఘ కార్యదర్శిని శ్రీమతి పార్వతీ కిరణు కమలాదేవి శ్రీమతి పార్వతీదేవికి పట్టాపత్రం సమర్పించారు డాక్టర్ సి రుక్మిణీరాణి పతాకోత్సవం జరిపారు. వారిజన సేవా సంఘ సమాజ కార్యకర్త శ్రీ చేతి చలపతిరావు మహిళోద్యమాన్ని గూర్చి మాట్లాడారు.

శ్రీమతి కమలాదేవి వందన సమర్పణం చేశారు

ప్రజాసహకారంతో క్రమాభివృద్ధి

డాక్టరు రామకృష్ణరావు చూపిన దోవ అనుసరిస్తామని సంజీవరెడ్డి హామీ

హైదరాబాదు, నవంబరు 7 "రామకృష్ణరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణాకు కళా, శాంతి ఇచ్చారు ఆయన వేసిన పునాదులపై ఇక మనం భవనాన్ని నిర్మించాలి" అని పాడ్ నగరం సన్మానసభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు తాను ఉత్సాహంతో ప్రారంభించిన పనులకు మిత్రులైన ఆంధ్ర మంత్రులు స్థిరత్వం కల్పిస్తారని నమ్ముతున్నానని డాక్టరు బూర్గుల రామకృష్ణరావుగారు అన్నారు

[ఈ సభ జరిగిన అందినంతవరకూ నిన్న ప్రకటించాం మిగతా వివరాలు నేడు ప్రకటిస్తున్నాము]

రెలు మార్గాలనూ, రాకపోకల సౌకర్యాలనూ అభివృద్ధి చేయించవలసిందిగా పత్రిక సంఘం కోరారు

శ్రీ కృష్ణమూర్తి పద్యాలు పదివారు కాలూకాలేజీ కాంగ్రెసు తరఫున శ్రీ ఎం రామచంద్రరెడ్డి వ్యాగతం చెప్పారు రైతు ప్రబోధక పద్యాలను శ్రీ జి గోపాలరెడ్డి పదివారు శ్రీ పెంటయ్య "తెలుగు తల్లీ" గీతం పాడారు

ఆ ప్రాంతంలో భూదానోద్యమానికి బహుమతైన 500 ఎకరాలనూ 150 కుటుంబాలకు ముఖ్యమంత్రి పట్టాలను పంచిపెట్టారు. భూదానానికి విరాళం డాక్టరు రామకృష్ణరావు 50 ఎకరాలు ఇచ్చారు

ఈ ప్రాంతంలో చిన్న పరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామికశాఖ మంజూరు చేసిన అప్పులను కొందరికి ముఖ్యమంత్రి పంచిపెట్టారు. ఈ సంవత్సరం అప్పులుగా ఇచ్చేందుకు రు 8½ లక్షలు మంజూరు అయిందని డాక్టరు రామకృష్ణరావు చెప్పారు

శ్రీ సంజీవరెడ్డి ఇటా చెప్పారు "ఆరునెలల కిందట ఆంధ్రరాష్ట్రం విస్తృతమై ఆంధ్రులంతా ఒకే ఒక చోటికి చేరుకున్నారు మన పెద్దల కోరికా, కృషి ఇప్పటికి ఫలించినవి"

"ఈ మహా తిర పనయాన జీవించి ఉండబట్టే మనం కూడా శ్రీ మన పద్ధా మనకుంటున్నాం మన పెద్దల తపస్సు ఫలించింది హైదరాబాదు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది ఇక దీనిని మనిరం చేసుకుని, జయప్రదంగా నిర్వహించుటే భాధ్యత మూడు కోట్ల 88 లక్షల ఆంధ్రులకూ ఉన్నది విశాలాంధ్ర కోసం ఎందరో కృషిచేశారు డాక్టరు రామకృష్ణరావు ఇందులో ముఖ్యపాత్ర వహించి గట్టి ప్రయత్నం చేశారు ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తించి నవోదయ రాష్ట్రాన్ని దక్కించి దిద్దేందుకు పనిచేస్తున్నారు"

"విశాలాంధ్రను ఏర్పాటు చేసుకోడం కంటే రాష్ట్రాన్ని పరిపాలించే పద్ధతుల్లో, ప్రజలకు ఉపయోగకరమైన తీర్పు దిద్దుకోడం కష్టం. ఇలు అలక గానే పండుగ కాదు కదా! చేయవలసిన పనులు చాలా ఉన్నాయి దేశ స్వరూపం మారిపోయింది ఇంత తొందరగా స్వరాజ్యం వస్తుందని అనుకోలేదు కాని, మహాత్మ గాంధీ వల్లభాయ్ పటేల్, ప్రధాని నెహ్రూల కృషి ఫలితంగా స్వరాజ్యం వచ్చింది"

"ప్రజాసామ్యానికి పరిపాలన అర్థం కావడానికీ, ప్రజాస్వామ్యం పార్థకం కావడానికీ, శాసనరాష్ట్రాలు కావాలని అందాకనే చేసిన ఆంధ్రులకు మూడు సంవత్సరాల ఒకటెల కిందట ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది ఆంధ్రకు పూర్వం మనకు ఏమీ చిక్కు వచ్చినా తమిళులనూ, స్వరాజ్యం రాకముందు బ్రిటిష్ వారినీ నిందించేవాళ్ళం ఇప్పుడు ఏమిలోటు వచ్చినా మనమే పరి చేసుకోవాలి. ఆంధ్ర రాష్ట్రం వచ్చి పదిరుపాత అనేక అభివృద్ధి పనులు జరుపుకున్నాం నందికొండ ప్రాజెక్టు పని ప్రారంభమైంది ఆంధ్ర రాష్ట్రం సాధించిన అభివృద్ధికి అందరూ ఆశ్చర్యపోయినారు. మాకు బడి కావాలి, మాకు రోడ్లు కావాలి అని వెళ్ళినట్లోటలా మన్నుల్ని అడిగితే డబ్బు లేదని కొంతకాలం చెప్పగలం గాని ఎంతకాలమని వాయిదా చెయ్యగలమూ? డబ్బు లేకపోయినా కేంద్రప్రభుత్వం ఔదార్యంవల్ల మనం ప్రారంభించిన అనేక కార్యక్రమాలు జయప్రదమైనవి"

"గత ఎన్నికలలో కమ్యూనిస్టులను ఓడించటంవల్ల త్వరగా విశాలాంధ్ర ఏర్పడ్డానికి వీలు కలిగింది ఇక దానిని అభివృద్ధి చేసుకు సాధ్యత మనది ఆంధ్రబడ్జెట్‌లో రు 8 కోట్లు లోటు ఆదాయం తక్కువ ఇప్పటికే నిస్సులు కలిగిందనే బాధ పడుతున్నవారిపై ఇంకా పన్నులు వేయడం న్యాయం కాదు ధనవంతులే కొంచెం ఎక్కువ పన్ను భరించాలి"

"ప్రజలు ధనవంతులయితే ప్రభుత్వానికిగూడా డబ్బు సమకూరుతుంది. ఇప్పుడు అప్పుచేసి ప్రజలకు వినియోగపడే పనులు చేస్తున్నాం"

"డాక్టరు రామకృష్ణరావు గారు ముఖ్యమంత్రిగా ఉండగా తెలంగాణాకు కళా శాంతి ఇచ్చారు గ్రామాల్లోని డబ్బు అంతా తీసుకువెళ్ళి హైదరాబాదులో రస్తాలకూ భవనాలకూ ఖర్చుపెట్టారని ప్రజలు అనుకుంటున్నారని మేము అపోహ పడే వాళ్ళం ఈ నియోజకవర్గంలో చాలా అభివృద్ధి జరిగిందని ఇప్పుడు తెలుసుకున్నాను ముఖ్యమంత్రి ఇక్కడికొంత ఎక్కువగా కనుక ఇక్కడి కొంత ఎక్కువగా అభివృద్ధి జరిగిఉండవచ్చు తెలంగాణా అంతా ఇట్లాగే ఉంటుందని అనుకోను"

"అనంతపురంలో నేను ఓడిపోతే బలవంతంగా ప్రజలు నన్ను కాశీ యాత్రకు తీసుకువెళ్ళి కాపనవధికు పంపించారు 80 సంవత్సరాల క్రితం పాలకుల్లు రాజాకూడా కాశీయాత్రకు నియోజక వర్గంనుంచే ఎన్నికయి ముఖ్యమంత్రి అయినారు ఆ ప్రాంతంవారే అయిన మనుష్యమే జాయిదు గారు కూడా ముఖ్యమంత్రి అయినారు. ఇప్పుడు నేను ముఖ్యమంత్రి అయినాను ఇదంతా కేవలం శ్రీ కాశీయాత్రీశ్వరుని మహాత్మ్యం, దయ అనుకుంటున్నాను"

"రామకృష్ణరావుగారి హయాంలో అనేక పేద పాఠశాలలను ప్రారంభించారు జిల్లాకొక కళాశాలను రెండేళ్ళల్లో నెలకొల్పారు డబ్బు ఖర్చు కాకుండా ప్రజలచేతనే పనిచేయించారు తెలంగాణాకు అయిన ఒక రూపం కల్పించారు ప్రజలలో గౌరవాన్ని పెంపొందించారు రాజధానిలో రస్తాలనూ, భవనాలనూ ఎక్కువ చేసినందువల్ల పంచదు పెరగదు మారుమూల గ్రామాలకుకూడా ఆ అవకాశం కలిగించాలి అందుకు రామకృష్ణరావుగారుపుణాదులు వేశారు మనం ఇక దానిపై భవనాన్ని నిర్మించాలి మొక్కబాటగానే ఫలితం రాదు ఫలితానికి రాకడానికి పది సంవత్సరాలు పడుతుంది ఆధ్యున్నతికూడా అంతే ప్రధాని నెహ్రూ చెప్పినట్టు దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యంపై మనం యుద్ధం ప్రకటించాలి ప్రతి చోటా ఇండికొండ ప్రాజెక్టును నిర్మించమని గాని బంగారుకొండను నెలకొల్పమని గాని ప్రజలు ఆడగడం లేదు చిన్న బడో అనుపత్రితో అడిగితే లేదని చెప్పడం మనకు పిగ్గు చేటుకదా మరి కష్టాలు చాలా ఉన్నాయి"

"బడిని ఏర్పాటు చెయ్యాలంటే అందుకు తగిన అయ్యవారు కావాలి. అనుపత్రిని ఏర్పాటు చెయ్యాలంటే వైద్యులూ, వాళ్ళకు శిక్షణనిచ్చే అధ్యాపకులూ కావాలి అందుకు డబ్బు అవసరం కర్మాగారాలలో వైద్యకళాశాలకు తగిన అధ్యాపకులు దొరకడం లేదు క్రమంగా పరుగుబాటు చేసుకోవాలి"

"ప్రజలలో పౌరుషం ఎక్కువైంది నేను పరిటూరు రైతును రైతుల క్షేమం కోరేవాడిని మా పూర్వపరిస్థితే "స్వరాజ్యం" వచ్చిందంటావు ఏదీ కనిపించదు అంటారు. దాని ఫలితం క్రమంగా కనిపిస్తుంది తుంగభద్ర కాలువ వస్తుంది అని చెబుతూంటాను 'మేము బతికి ఉండగా అది చూస్తామా నాయనా' అని అంటూంటారు ప్రతివాడూ తన ఆదాయం ఎంత పెరిగినదీ లెక్క వేసుకొంటూంటాడు. మొదటి పంచవర్ష ప్రణాళికవల్ల ఆదాయం కొంత పెరిగింది కాని చెప్పుకోతగ్గంతి పెరగలేదు ఆహార ధాన్యాలూ, వస్త్రాల కొరత తీరింది రాయలసీమలో కరువు కాటకాలు మళ్ళీ కనిపించలేదు"

"ఆంధ్రలో విద్యారంగాలు మన్నుల ఆహార ధాన్యాలు మిగులు. ఏ భాగ్యవంతుడు గిడ్డంగిలోనో ధాన్యం బస్తాలుంచే కూటికి లేనివాడికి ఏమి ప్రయోజనం? మేడలు కట్టి హోటారులో కేక కావాలని ప్రతివారూ అడుగడం లేగు ఉండడానికి ఒక పాక రెండు పూటలా తిండి కావాలంటున్నారు ఇదేనెహ్రూ చెబుతున్న సామ్యవాద వ్యవస్థ అందరినీ సమానం చేయడానికి తలలు నరకమంటారు కమ్యూనిస్టులు దుర్మార్గమైన పద్ధతులలో విప్లవాన్ని సాధిస్తే దుర్మార్గానికే బలి అవుతాం"

"జమీందారీ, జాగీర్దారీ విధానాలను రద్దుచేశాం ధనవంతులపై మరణశుంకాలు వసూలు చేస్తున్నాం పేదవాడికి పన్ను భారం తగ్గాలి. మేడపైకి మెట్ల మీదుగా వెళ్లాలి గాని ఒక్కసారంతు చేస్తామంటే కాళ్లు విరుగుతాయి తెల్లకాకే పరికి మేడ కట్టలేము ప్రపంచశాంతి దూతగా ప్రశస్తి గాంచిన శ్రీ నెహ్రూ దేశంలో కూటికి గుడ్డకూ లేని వాళ్లు ఉన్నారంటే అయనకు గౌరవమా?"

"స్వార్థం తగ్గించుకుని పొరుగువాడి శ్రేయస్సుకూడా ఆలోచించాలి మీగబలమిస్తే మంత్రులయినారు మీ బలమూ సహకారమూ లేకపోతే మంత్రులేమీ చెయ్యలేరు ఏమి జరిగినా మంత్రులకి మాత్రమే బాధ్యత అనే కాలం పోయి ఏమి జరిగినా మనదే బాధ్యత అని గుర్తించాలి"

"పిడికెడు ధాన్యంపండేచోట పుట్టెడు ధాన్యం పండించాలి గ్రామాల్లో విద్యాభోధన సౌకర్యాలను ఎక్కువ చెయ్యాలి"

"హైదరాబాదులో ప్రత్యేక సంస్కృతేదో ఉన్నదని అంటున్నారు నాకేమీ ఆ ప్రత్యేకత కనిపించలేదు నేను ఇంకా చెప్పుకుంటాను మనం సమస్కారం అంటే వారు ఇంకా కాస్త వంగి 'సలాం' అంటారు అలవిమించిన తేడా యేమీ నాకు కనిపించలేదు పంజాబ్ మొదలు దక్షిణాది వరకూ ప్రకృతి పరిస్థితులు తప్ప ప్రజల కష్టసుఖాలన్నీ ఒకటే

"తెలంగాణా జిల్లాలలో నాకు తెలియని చోటేలేదు మీ జిల్లాలకు అయిదారుసార్లు వచ్చా ఇంకా మళ్ళీవస్తా ఈ అయిదురోజులూ నా భోజనానికి తీరిక లేకుండా పూలదండలు పుచ్చుకోవడంతో సరిపోయింది గుంటూరు, బెజవాడలలో సన్మానానికి రమ్మంటున్నారు ఇప్పుడు కొన్నిచోట్ల పూలదండలూ, సన్మానాలూ కాదు కలకత్తానుంచి తిరిగి వచ్చిన తరువాత మిగతా జిల్లాలకు మాప్రాణం పెట్టుకోవలసింది చాలా ఉన్నది చేయవలసింది చాలా ఉన్నది"

"ముఖ్యమంత్రిగా నగరం దాటి వచ్చి నేను చేస్తున్న తొలి ప్రసంగం ఇది మీరు మాకు రాజులు మీరే మాకు బలం ఈ నాడు మీరు ఇచ్చిన ఉత్సాహం, బలం నాకు తోడ్పడ తయ్యనీ, ఆంధ్రప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి భగవంతుడు నాకు శక్తి సామర్థ్యాలను ఇవ్వాలనీ కోరుతున్నాను"

డాక్టరు రామకృష్ణరావుగారు ఇట్లా చెప్పారు మీరు నాకు పిడ్కిలు అయినప్పుడు స్వాగతమూ ఇవ్వడం సంతోషం ముఖ్యమంత్రిగా వారు ఇక్కడికి రావటం సంతోషం మీ యోగక్షేమాలను ఆయన చూడగలరు ఇక్కడ జరిగిన అభివృద్ధి తెలంగాణా అభివృద్ధికి తోలబద్దికావాలని సంజీవరెడ్డి గారు చెప్పినమాట అతి కాలాల నిజం నేను ముఖ్యమంత్రి రాష్ట్రానికి ముఖ్యమంత్రి మైనందున ఇక్కడ ఎక్కువ ఖర్చుచేశారనే నింద రాకుండా తిక్కుకే చేశామని ప్రజల అక్షేపణ. ఈమాటలోని వాస్తవాన్ని సంజీవరెడ్డిగారు తెలుసుకోగలరు కష్ట పరిస్థితులలో ముఖ్యమంత్రి బాధ్యతను నిర్వహించారు ఇక్కడి ప్రజలకూ, ప్రజాసేవకులకూ ప్రజాస్వామ్యంలో అంతఅనుభవం లేదు సంజీవరెడ్డిగారు వారంటే వయస్సులో చిన్న అయినా ప్రజాస్వామ్యంలో ఎక్కువ అనుభవం సంపాదించారు. ఇక్కడి దారిద్ర్యం, అనారోగ్యం, అజ్ఞానం, సుఖశాంతి, సంపద ఒకసారి అవతరించాయి మీ కోరికలు పెరవేరాలంటే నాతో సహకరించవలసి కొత్తప్రభుత్వంతో కూడా సహకరించండి"

"నాసేవను గురించి మీరు చేసిన ప్రసంగంలకు నేను అర్హుణ్ణికాను జరిగింది చాలా కొంచెం రాజకీయంగా సాంఘికంగా తెలంగాణా చాలావెనుకపడిన ప్రాంతం ఈ అయిదు సంవత్సరాలలో నవచైతన్యం వచ్చింది చదువుకున్నవారూ, పదవద్యావకం వారూ డిగ్రీలు ఉన్నా లేకపోయినా మనప్రజలకు జ్ఞానం ఉన్నది ప్రజల అవసరాలు అనంతం గ్రామాలలో ఎక్కువ డబ్బు ఖర్చుచెయ్యాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందులో కొంత సఫలమయింది ఆంధ్రరాష్ట్రంతో కలిశాక తెలంగాణా చాలా అభివృద్ధి చెందవలసి ఉన్నది ఆంధ్ర ప్రాంతంతో కలిస్తే మనకు ఇక గతులుండవు, అణిగిపోతామని కొందరు భయపడ్డారు. అది అర్థంలేని భయమని నేను చెప్పాను"

"ఒక్క గుంటూరు జిల్లాలో నే 189 ఉన్నతి పాఠశాలలూ, 9 కళాశాలలూ ఉన్నయ్యని తెలుసుకోగా కళాశాలలు కొత్త కళాశాలనేవా ఏర్పాటుచేద్దామనే ఉత్సాహం కలిగింది అందుకు నేను మంత్రులు పరిశీలించలేదు, తంత్రాలు చేయలేదు, కుట్రలుపన్నలేదు, రు 50 వేల చొప్పున ఇస్తానని ప్రజలే ముందుకు వచ్చారు"

"నేను ఉత్సాహంతో ప్రారంభించిన మంచిపనులకు మిత్రులైన ఆంధ్ర మంత్రులు నీరత్వాన్ని కల్పించగలరనే నమ్మకం నాకు ఉన్నది"

"రు 7 కోటల లోటుతో ఈ రాష్ట్ర పరిపాలనా బాధ్యతను సంజీవరెడ్డిగారికి ఒప్పచెప్పాను. లోటును వారు భర్తీ చేయగలరు లోటు బడ్జెట్లున్నంతమాత్రాన గొరవానికి లోటు మేమీ కాదు ప్రజల అభ్యున్నతికి డబ్బు వచ్చించి బడ్జెటులో లోటుకలిపించి ప్రజలనుంచి డబ్బు వసూలుచేయడం ఒక సంప్రదాయమయింది ముఖ్యమంత్రితో మీరు సహకరించాలి"

"రెండు మూడు సంవత్సరాలు మిమ్మల్ని నేను వదలి వెళ్ళవలసి వస్తున్నది ఇక్కడ అజ్ఞానం ఎక్కువైతే అక్కడ అత్యధిక విద్యావంతులున్నారు అది సుందరమైన లోకం కనుక నే దారిద్ర్యం ఎక్కువగా ఉన్నది నేను ఎప్పుడూ మీవాడినే అప్పుడప్పుడు వస్తూంటాను తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల అభ్యుదయ రథసారథ్యం సంజీవరెడ్డిగారు వహించి నందుకు వారిని అభినందిస్తున్నాను వదిరోజుల తరువాత కాపనవధి పర్యటనకు నాకే వారూ ఇస్తారు కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా ఇస్తాను ఆమాట మీకూ నాకూకూడా సంతోషం కాగ మళ్ళీవచ్చి మీతో ఎప్పుడు కలిసి మెలిసి ఉంటానా అని ఎదురు చూస్తూంటాను"

శ్రీ రామకృష్ణారెడ్డి సందర్భ సమర్పణ చేశారు.

భారతి

నవంబరు నెలసంచిక

ప్రత్యేకాకర్షణలు!!

కవితలు:

ఆహ్వానము— శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు
విశాలాంధ్రము— శ్రీ దివాకర్ల వేంకటావధాని

కథలు:

కలంపోటు— శ్రీ గ్రావ్వడి రామం
క్రొత్తగడ్డ— శ్రీ చంద్రమౌళి

నాటిక:

విచిత్రజీవులు— (సీరియల్) 'హితశ్రీ'

వ్యాసములు:

ఆంధ్రరాజధానులు— శ్రీ పాసిరెడ్డి పార్థసారథి
మన నౌకానిర్మాణకళ— శ్రీ తటవర్తి సూర్యనారాయణమూర్తి
ఆంధ్ర జానపద గేయ సాహిత్యము— శ్రీ బి రామరాజు
విజయవాడ రైల్వేడివిజన్— 'చక్రధర్'
విద్యాజగన్నాథులు— శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ

రాయసామ్రాజ్యము:

హిందూసంస్కృతి— శ్రీ నేలటూరి వెంకటరమణయ్య
ఆంధ్ర పురోగమనం
ద్వితీయ పంచవర్షప్రణాళిక— శ్రీ కె వి ప్రసాద్
ఆంధ్రదేశ సహజసంపదలు— శ్రీ టి ఆర్ లక్ష్మణన్

త్రివర్ణచిత్రం:

మడిసీర్లు— శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి

[గవర్నర్ త్రివేది స్వర్ణపతకం బహుమతిపొందిన చిత్రం]

ఇంకా వివర్ణములు, చిత్రములు, అనేకం

వెల రు. 1-0-0

మానేజర్, భారతి, 7 తంబుచెట్టివీధి, మద్రాసు-1

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి



పెప్స్ సేవించండి.

PEPS

జగద్విఖ్యాతి గాంచిన గొంతు, రొమ్ము టేబ్లెట్లు

మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన విశిష్ట సారములు కలవి. మీరు పెప్స్‌ను తప్పకుండా సేవిస్తే ఈ సారములు అవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోతాయి ఇలా అని పదేపదే మిమ్ము బాధించే బాగాలను చేరుకుంటాయి అందుకే పెప్స్ అంతశక్తివంతమై జగద్విఖ్యాతి గాంచినవి పెప్స్ దగ్గును అణిచివేస్తాయి గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి ఇన్ఫ్లుయేంజా బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి



ఎ. రామసామి ఎజంట్లు మెస్సర్స్ దాదా & కో, పార్కుటౌన్, మద్రాసు-3.



గంటల పంచాంగం

శ్రీదుర్ముఖి సం॥ కార్తిక మాస పక్షము 1956వ సం॥ నవంబరు 9 శుక్రవారం
తిథి పక్షము పూర్తి ఉ॥ 14-24 వర్జ్యం 18-58 ల 20-41 వ.
తిథి పక్షము నవంబరు 10 శనివారం
తిథి పక్షము 7-24 వర్జ 17-20 వర్జ్యం 21 49 ల 23-36 వ.

ఆంధ్రపత్రిక

ఒడిశా యిది యొకరుండిన
పరపర సుప్రియము తన మనంబున కగు జా
నాయితుడ మదిలేదుమనికి
మరాయణము పరమదక్ష పథములెల్లన్
(మహాభారతము)

శ్రీదుర్ముఖి సం॥ కార్తిక మాస పక్షము
శుక్రవారం

ఈ జిప్టులో శాంతిస్థాపన

ఈజిప్టులో యుద్ధాన్ని విరమించడానికి బ్రిటన్, ఫ్రాన్సులు సమ్మతించడంలో ఆశ్చర్యకరమైన దేమీలేదు. బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేయిల్ ప్రభుత్వాలు వెంటనే ఈజిప్టుపై సాగిస్తున్న యుద్ధాన్ని విరమించాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం కోరిన తరువాత నాలుగు రోజులకు గాని బ్రిటన్, ఫ్రాన్సులు ఆ తీర్మానానికి ఆమోదం తెలుపలేదు. ఈ నాలుగురోజులలో బ్రిటన్, ఫ్రాన్సు సేనలు వాటి లక్ష్యాలను సాధించినవి. వాటి గమ్యస్థానాన్ని చేరినవి. కనుక ఈజిప్టులో ఇంకా సైనిక చర్యలను పొడిగించ వలసిన అవసరం బ్రిటన్, ఫ్రాన్సులకు లేదు. అంతేగాక, సూయజ్ కాల్వను ఆక్రమించిన తర్వాత బ్రిటన్, ఫ్రాన్సులు యుద్ధం సాగించితే, ఈ పదిరోజులలో సాధించిన విజయాలు పమ్ము అయిపోగలవని, పశ్చిమ ఆసియాలో ఏదో విధముగా, ఇప్పటికయినా యుద్ధాన్ని విరమింప చేయగలిగిన ఐక్యరాజ్య సమితి యుద్ధానంతరానికి పూర్వపు పరిస్థితిని ఏర్పరచగలదో లేదో చూడవలసి వున్నది. ఈజిప్టుపై దురాక్రమణ జరిపిన బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేయిల్ దేశాల్లో ఏ దేశమూ ఈజిప్టు భూభాగం నుంచి పూర్తిగా వైదొలగడానికి సిద్ధంగా లేదు. సినాయ్, గాజాలనుంచి తమ సేనలను ఉపసంహరించడం గాని, ఆ ప్రాంతంలో సమితి 'సైనిక' దళాల ప్రవేశాన్ని అనుమతించడంగాని జరగదని ఇజ్రేయిల్ ప్రధానమంత్రి స్పష్టం చేశారు. బ్రిటన్, ఫ్రాన్సు ప్రధానమంత్రుల ధోరణికూడా ఇంచుమించు ఇదే విధంగా వున్నది.

పశ్చిమాసియాలో సుస్థిర శాంతిస్థాపనకు ముందు ఈజిప్టులో యుద్ధ విరమణ అవసరమే కాని ఈజిప్టు భూభాగంపై బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేయిల్ సేన లున్నంత కాలము పశ్చిమాసియా సమస్యల పరిష్కారం సాధ్యంగాదు. శాంతి స్థాపనకు ఎన్ని ప్రయత్నాలు జరిగినా ఆ ప్రయత్నాలు ఫలించవు ఈజిప్టులో యుద్ధ విరమణను సాధించిన తరువాత ఈజిప్టు భూభాగంనుంచి విదేశీ సేనల ఉపసంహరణను సాధించడం ప్రాముఖ్యం. సమితి ఏర్పాటుచేసే పోలీసుదళం నిర్వర్తవ్యం, బాధ్యత యింకా స్పష్టంకాలేదు. ఈ పోలీసుదళంలో అగ్రరాజ్యాలకు చెందిన సేనలుండరాదనే సమితి కార్యదర్శి నిర్ణయం హర్షింపతగినది. ఈ పోలీసుదళం ఎంతకాలం ఈజిప్టులో వుండవలసి వస్తుందో తెలియదు. బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేయిల్ సేనలు వాటి ఆక్రమణలో వున్న ప్రాంతాలను ఈ పోలీసుదళాలకు అప్పగింతపెట్టి వైదొలగడానికి సిద్ధంగా లేని పక్షంలో ఈజిప్టులో సమితి పోలీసుదళం చేయకల్గింది ఏమీ వుండదనే చెప్పవచ్చును. ఈజిప్టు భూభాగం నుంచి విదేశీ సేనల ఉపసంహరణను సాధించడమే సమితి పోలీసుదళ లక్ష్యం, కర్తవ్యం అని భారత ప్రభుత్వం భావిస్తున్నది. అలాగాక, తిరిగి సైనిక చర్యలు ప్రారంభం కాకుండా, ప్రస్తుత స్థితిని స్థిరపరచడమే పోలీసుదళ కర్తవ్యమయితే అనేక దేశాలు ఈ 'దళం'లో చేరక పోవచ్చును. సమితిప్రథమ తీర్మానం ప్రకారం బ్రిటన్, ఫ్రాన్సులు యుద్ధాన్ని విరమించ నందువల్ల, యుద్ధవిరమణను సాధించడానికి సమితిపోలీసుదళాన్ని పంపాలని కెనడా తీర్మానం సూచించింది. బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేయిల్ యుద్ధాన్ని విరమించిన తరువాత సమితి పోలీసుదళం ఏమి చేయవలసి వుంటుందో సమితి తీర్మానాలు స్పష్టం చేయలేదు. ఈ విషయాలన్నీ స్పష్టమైనప్పుడే పశ్చిమాసియా సమస్యల పరిష్కారానికి సమితి తీసుకున్న, ఇకముందు తీసుకోనున్న చర్యలు ధర్మసంస్థాపనకు ఎంతవరకు దోహదం చేయగలవో చెప్పవచ్చును.

ఐసెన్‌హోవర్ విజయం

అమెరికా అధ్యక్ష పదవికి ఐసెన్‌హోవర్ తిరిగి ఎన్నికైనారు. ఇది కేవలం ఐసెన్‌హోవర్ వ్యక్తిగత విజయమే గాని రిపబ్లికన్ పార్టీ విజయం కాదు, రిపబ్లికన్ పార్టీ ప్రముఖులుకూడా ఈ విషయాన్ని గ్రహించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన ఐసెన్‌హోవర్‌కు అధ్యక్ష స్థానానికి ఎన్నుకున్నారే కాని శాసనసభకు డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకున్నారనే విషయాన్ని రిపబ్లికన్ పార్టీ నాయకులు, అధ్యక్షుడుగా ఎన్నికైన ఐసెన్‌హోవర్ కూడా గుర్తింపవలసి వుంటుంది.

శాసనసభల్లో రిపబ్లికన్ పార్టీకి సంఖ్యాబలం లేకపోయినా ఐసెన్‌హోవర్ వచ్చే నాలుగు సంవత్సరాల్లోనూ అనుకున్నవి చేయవలసిన కార్యక్రమాలకు ఏ విధమైన అవరోధాలు ఏర్పడవనే చెప్పవచ్చును. క్రిందటిసారి అధ్యక్షుడుగా వున్నప్పుడు కూడా డెమోక్రాటిక్ పార్టీకి బలంవున్న అమెరికా శాసనసభలు ఐసెన్‌హోవర్‌తో సహకరించినవి. అంతకు పూర్వం ట్రూమాన్ అధ్యక్షుడుగా వున్నప్పుడు శాసనసభలో ప్రాబల్యం సంపాదించిన రిపబ్లికన్ పార్టీ అధ్యక్షునితో సంఘర్షణకు దిగినట్లు డెమొక్రాట్ల ప్రాబల్యం వున్న ఇప్పటి శాసనసభలు రిపబ్లికన్ పార్టీ అధ్యక్షునితో సంఘర్షణకు దిగవనే చెప్పవచ్చును.

డెమోక్రాటిక్ పార్టీ ప్రధాన లక్ష్యాలకు, ఐసెన్‌హోవర్ ప్రధాన లక్ష్యాలకు చెప్పుకో తగినంత వ్యత్యాసం ఏమీలేదు. అధ్యక్షుని ఎన్నికలో ఐసెన్‌హోవరు విజయానికిదికూడా కొంతవరకు కారణమనే చెప్పవలసి వుంటుంది. పశ్చిమాసియా సమస్యలు పరిష్కారమయినా ఐసెన్‌హోవర్ పదవీకాలం ముగిసేటప్పటికి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైనా, ఆ పదవికి ఎవరు ఎన్నికైనా, ఈ సమస్యలు పరిష్కారమయినా, కాకపోయినా, వచ్చే సంవత్సరం ప్రారంభం నాటికి శాంతి సైన్యాన్ని జర్మనీలో మంత్రివర్గం నుంచి తప్పనిసరిగా వెనక్కి తీసుకోవలసినదే. ఆయన స్థానాన్ని శ్రీ క్రిస్టియన్ హెర్టర్ అక్రమించినారని వీరు తలుస్తున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు పదవికి జరిగిన పోటీలో శ్రీ నిక్సన్‌కు వ్యతిరేకంగా రిపబ్లికన్ పక్ష అభ్యర్థిగా శ్రీ హెర్టర్ పోటీచేయడం కూడా ఇదివరకే నిర్ణయమైనట్లు తెలుస్తున్నది

ఉద్యోగాలలో ఆసియా దేశాలకు ప్రాతినిధ్యం

సమితి విద్యాసంస్థలో ఇండొనీషియా అభ్యర్థన

ఢిల్లీ, నవంబరు 7: సమితి విద్యా సాంస్కృతిక సంస్థ ఉద్యోగాలలో ఆసియా దేశాలకుకూడా తగిన ప్రాతినిధ్యం ఈయాలని, వైజ్ఞానిక సంస్థ కొన్ని దేశాల వైజ్ఞానిక నిపుణులపై ఆధారపడంలో పాశ్చాత్యులను దూరంగాఉంచి పరిశీలించాలనీ ఈ సంస్థ పనూ పేశంలో మాట్లాడుతూ ఇండొనీషియా ప్రతినిధి డాక్టర్ సుబాజో అన్నారు.

ఇండొనీషియా, మొరాక్కో దేశాలను సభ్యదేశాలుగా చేర్చుకొన్న తరువాత 14 అంతర్జాతీయ ప్రభుత్వేతరసంస్థలను పరిశీలకులుగా సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించారు. సైప్రస్‌నూ సభ్యత్వానికి అంగీకరించారు.

ఈ సమావేశంలో సాంస్కృతిక, పాశ్చాత్య ప్రతినిధులంతా అంతర్జాతీయ పరిస్థితినిగురించి మాట్లాడారు. కాని ఈ పరిశీలనలో విభిన్న దృక్పథాలు అవలంభించారు. ఉదాహరణకు—పోలాండ్ రష్యా, చెకోస్లావేకియా ప్రతినిధులు ఈజిప్టు సంఘటనను ప్రముఖంగాను, ఎంతో విమర్శాత్మకంగాను చర్చించారు. కాని పశ్చిమ జర్మనీ ప్రతినిధులు త్రిగత కొద్ది వారాలలో జరిగిన సంఘటనలంటూ ఏ ఒక్క విషయంపైనా ఒత్తిడి లేకుండా మాట్లాడారు.

తరువాత డైరెక్టర్ జనరల్ నివేదికను చర్చించారు. గత రెండు సంవత్సరాలలోను తమ సంస్థ కార్యకలాపాలను తూచి పేదేశాలలో వివరించారు. ఈ సందర్భంలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఆర్థికరంగంలో వెనుకబడి ఉన్న ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా రాజ్యాలకు ఆర్థిక సహాయం చేయవలసిన అవసరాన్ని వివరించారు.

ఈసంస్థ కార్యనిర్వాహకవర్గ అధ్యక్షుడు పదవిని విరమిస్తున్న డా॥ ఎల్.క్యూన్ హ్వామి మొదలియార్ మాట్లాడుతూ ప్రపంచంలో విషాద మేఘాలు క్రమ్ముకొని ఉన్నా, తన లక్ష్యాలను సాధించడంలో ఈ సంస్థ కృతకృత్యం కాగలిగితే సుస్థిర ప్రపంచశాంతి ఏర్పడగలదనీ, ఈ సంస్థ మానవజాతి సంక్షేమ సంస్థ అనీ, అందువల్ల వర్గపక్ష రాజకీయాలకు దూరంగా వ్యవహరించి ఒకరి కొకరు అర్థం చేసికొనడంలో ఈ సంస్థకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

వచ్చే రెండు సంవత్సరాలకు ఈ సంస్థ బడ్జెటులో 21,659,788 డాలర్లను కేటాయించారు. ఇది గిందటి బడ్జెటే మొత్తంకన్నా పదిలక్షలడాలర్లు అధికం.

మొట్టమొదట ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధి డా॥ అబ్దుల్‌జబీర్ ప్రసంగిస్తూ వెనుకబడిన దేశాలకు సహాయం అధికంగా చేయాలన్నారు. వివాదాలు శాంతియుతంగానే పరిష్కారం చేసికోవాలన్న భారత ప్రతినిధి ప్రకటనతో ఏకీభవిస్తున్నామంటూ ప్రాచ్య పశ్చిమ రాజ్యాలు ఒకరి కొకరు దగ్గరగా అవగతం చేసికోవలసి ఉండదని ఇరానియన్ ప్రతినిధి అన్నారు.

ఈ సంస్థ ఉద్యోగులలో ఒక్క ఇండొనీషియా దేశస్థుడైనా లేడనీ, ఆసియా దేశాలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలనీ ఇండొనీషియా ప్రతినిధి సూచించారు. కమ్యూనిస్టు చైనాను ఈ సంఘంలో చేర్చుకోవలసిందన్నీ శ్రీ నెహ్రూ హెచ్చరికను ఈయన సమర్థించారు. ఈ సంస్థ ప్రాథమిక కార్యక్రమాలను అమలు చేయవలెనంటే ప్రస్తుత రాజకీయ పరిస్థితి మూలంగా ఎలాంటిమార్పు రాకూడదని జపాన్ ప్రతినిధి అన్నారు. వెనుకబడిన దేశాలకు సహాయం చేయాలని ఇటలీ, చెలీ, చెకోస్లావేకియా, తాయ్‌లాండ్ ప్రతినిధులుకూడా మాట్లాడారు.

అజాద్‌మనాలంగా వచ్చిన చిక్కు

ఈసంస్థ అధ్యక్షుడుగా ఎన్నికైన మౌలానా అజాద్ ఉర్దూభాషలో మాట్లాడారు. ఇందువల్ల దుబాషీలకు ఒక ప్రశ్నోత్పన్నమైన చిక్కువచ్చింది. ఎందులకనంటే వారికి ఇంగ్లీషు స్పానిష్, ఫ్రెంచి, రష్యన్ భాషలే వచ్చును. కాని ఉర్దూ రాదు. ఈ లోటును భారతీయ ప్రతినిధిన్ని పక్కనుండి ఆచార్య కృపలాని తీర్చారు. ఉర్దూలో శ్రీ అజాద్ ప్రసంగాన్ని తాయన ఆంగ్లంలోనికి అనువదించారు.

ఐసెన్‌హోవర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 7: శ్రీ నెహ్రూ, తన పలుకుబడిని సైనిక ఉన్నతిని ఉపయోగించి పశ్చిమాసియా ప్రతిష్టంభనను పరిష్కరించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై భారత, అమెరికా దేశాల దృక్పథాలలో ఎలాంటి వ్యత్యాసం లేదని సూచిస్తూ, అధ్యక్షుడు శ్రీ నెహ్రూకు రెండు లేఖలను పంపారు.

గత రాత్రి, ఉదయం వచ్చిన యీ రెండు జాబులకు భారత ప్రధాని ప్రత్యుత్తరం పంపించారు.

అధ్యక్షుడు వ్యక్తీకరించిన భావాలతో పరిధిలోనూ, శాంతిసోపానం, యాదృచ్ఛికంగా కృషి చేయాలనని శ్రీ ఐసెన్‌హోవర్‌కు, ప్రధాని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇక సమస్యలన్నీ శాంతంగా పరిష్కారమౌతాయని రాష్ట్రపతి ఆశ

భారత నాయకత్వానికి అబిసీనియా రాజు జోహార్లు

న్యూఢిల్లీ, నవంబరు 7: ఈజిప్టులో యుద్ధవిరమణకు సందర్భ పడినందుకు రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ పేదు పంతొమ్మిది వ్యక్తం చేయడమే కాక, ఇక మిగిలిన సమస్యలన్నీ సత్యంగాను, న్యాయంగాను, శాంతియుతంగాను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం జరగగలదని ఆశించారు.

ఎథియోపియా రాజు శ్రీ హెయిలీ సెలాసీకి విందుచేసిన సందర్భంలో ఆయన ఈమాటలు అన్నారు. ఎథియోపియా భారతదేశాల ముఖ్య సహకారం క్రమాభివృద్ధి పొందగలదని సూచించారు. ఈ సందర్భంలో అభిలషిస్తూనూ, శ్రీ హెయిలీ సెలాసీ మాట్లాడుతూ, శాండుంగ్ సిద్ధాంతాల ప్రకారమే తమదేశం నడుస్తున్నదని. అంతర్జాతీయ మైన తగాదాలన్నీ శాంతియుతమైన మార్గాలద్వారానే పరిష్కారం కావాలని తాము భావిస్తున్నామని, చెప్పారు. ఈజిప్టుమీద బ్రిటన్, ఫ్రాన్సులదాడిని ఖండించారు. భారతదేశాన్ని మెచ్చుకుంటూ, భారత సంస్కృతి, మేధస్సు, ప్రపంచంలో అందరికీ ఉద్దేశించి కలిగించేదిగా వున్నాయని, తమ దేశంలో పుట్టిన భారతీయులు ఇథియోపియాను తమ రెండవ మాతృదేశంగా భావిస్తున్నదని చెప్పారు.

"పంచశీలనే అనుసరిస్తున్నాము"

ఈసాయంత్రం దిల్లీ-ఐ భాషలో ఇథియోపియా రాజుకు పౌరసన్మానం జరిగింది. ఈసందర్భంలో మాట్లాడుతూ ఆయన తన దేశం భారతదేశం ప్రపంచానికి పంచశీలను అనుసరిస్తున్నదని స్పష్టంచేశారు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను అంతర్జాతీయ ధర్మరక్షకునిగానూ, మానవ హక్కులను పరిరక్షిస్తున్నవాడినిగానూ వర్ణించారు.

ఇవ్వాళ ఇథియోపియా రాజు భారత ప్రధాని గంటన్నరపాటు మంతనాలు జరిపారు. ఈమంతనాలు రాష్ట్రపతి భవనంలో జరిగాయి.

అగ్రరాజ్యాల సమావేశం: భారతప్రభుత్వ సమ్మతి

యుద్ధం నివారణ కృషిలో జాగుతగదని నెహ్రూ హెచ్చరిక

బెర్న్, నవంబరు 7: బ్రిటన్, రష్యా, ఫ్రాన్సు, అమెరికా, భారతదేశం—ఈ 5 అగ్రరాజ్యాల ప్రధానసేనాయకుల సమావేశం జరగాలంటూ స్విట్జర్‌లాండు చేసిన ప్రతిపాదనలను భారత ప్రభుత్వం ఆమోదించింది.

భారత ప్రధానమంత్రి తమ ఈ అభిప్రాయాన్ని తెల్పుతూ ప్రత్యుత్తరాన్ని పంపినట్లు నేడు స్విస్ ప్రభుత్వం ప్రకటించింది. "శ్రీ నెహ్రూ మాయీ ప్రయత్నాన్ని హర్షించారు. ఇంకో యుద్ధం రాకుండా చేయాలి

"ఇంతోప్రపంచ యుద్ధం రాకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయవచ్చునో, అన్ని ప్రయత్నాలు చేసి తీరాలి. ఇందులో ఎంత మాత్రం జాగు గాని, ప్రమత్తతగాని తగదు" అని కూడా శ్రీ నెహ్రూ అన్నట్లు ఈప్రకటనలో వుంది.

మిగతా నాలుగు రాజ్యాలు ఒప్పుకుంటే నెహ్రూ వెళ్తారు

ఇతర రాజ్యాల అధినేతలు ఇటి సమావేశానికి హాజరయ్యే పక్షంలో తాను కూడా హాజరు అయితీరుతానని, అయితే ఈ సమావేశంలో భారతదేశం కూడా పాలుపంచుకోవాలని భారతదేశం అభిప్రాయపడినట్లు స్విస్ ప్రభుత్వ ప్రకటన చెబుతున్నది.

స్విట్జర్‌లాండు ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని అగ్రరాజ్యాలు ఇంకా సమాధానం ఇవ్వలేదు. భారతదేశం ఈ సమావేశంలో పాల్గొనుటకు రాజ్యాల ప్రతినిధిగా పాల్గొనాలని స్విట్జర్‌లాండు కోరింది. అందుకు భారతదేశం అంగీకారాన్ని తెల్పింది. ఈప్రతిపాదన గురించి వచ్చిన తొలి ప్రత్యుత్తరం ఇదే.

రష్యా పాల్గొనే సూచన

కాగా రష్యా కూడా ఈప్రతిపాదనకు సుముఖంగా వున్నట్టు మాస్కోనుంచి తెల్పినట్టు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే అధికారులు దీన్ని ధృవపరచలేదు.

బ్రిటన్ ఫ్రాన్సుల పరిశీలన

ఇక చర్చిలుం జ్యూలలో బ్రిటన్, ఫ్రాన్సులు ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. అమెరికా సంగతి ఇంకా ఏమీ తెలియడం లేదు.

సమితి విద్యాసంస్థ వర్షసభ్యుల హెచ్చింపు

ఢిల్లీ, నవంబరు 7: సమితి విద్యా సాంస్కృతిక సంస్థ కార్యనిర్వహణ సభ్యుల సంఖ్యను 22 నుండి 24కు హెచ్చించాలని పరిపాలనా సంఘం ఏకగ్రీవంగా సూచించింది. ఈసూచనను సర్వ సభ్య సమావేశం పరిశీలించి, నిర్ణయం చేస్తుంది.

అమాయక ప్రజలపై దారుణ హత్యాకాండ

సమితి విద్యాసంస్థ ఖండించాలని ఈజిప్టు ప్రతినిధి వినతి

ఢిల్లీ, నవంబరు 8: సమితి విద్యా సాంస్కృతిక సంస్థలో సభ్యదేశాలైన బ్రిటన్ ఫ్రాన్సులు ఈజిప్టుపై చేసిన దురాగతాన్ని ఖండించాలని ఈజిప్టు ప్రతినిధి శ్రీ సుహారుద్దీన్ అబాజీ విజ్ఞప్తిచేశారు.

ఈరోజు సమావేశంలో మాట్లాడుతూ బ్రిటన్ ఫ్రాన్సుల క్రూర దర్యాన్ని తీవ్రంగా ఖండించారు.

"వేసు ఈసారూ దేశానికి ఒకేఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈజిప్టు పట్ల సత్యతో హాంగరీలాంటి ఏ ఇతర సమస్యతోనూ జోలికిపోకండి. ప్రపంచ న్యాయసూత్రం పసిపాపలను ఆక్రమిస్తున్న మీరంతా ఏ సమస్యకు అసమస్యకే విడివిడిగా పరిశీలించాలి ఈజిప్టు ను అంగీకరించినట్లు మిమ్మల్ను అధ్యక్షుడు ఇందులో అసమంజసం ఏమీ లేదు. ఎందుచేతనంటే పేదలాది ప్రజలను పురుషులు స్త్రీలు, బాలురు బాలికలు, పిల్లలు అనే విచక్షణ లేకుండా ఈజిప్టులో జారుగుంగా హత్యచేశారు. ఈజిప్టు ప్రజలపై బ్రిటన్ ఫ్రాన్సు దేశాలు బాంబులు వేసి అమాయక ప్రజలను విధ్వంసంగా చంపారు.

"ఈజిప్టు, ఇజ్రాయిల్ దేశాల తగవును తీర్చడానికి ఈజిప్టును ఎదుర్కొన్నామని చెప్పడం అంతా మాయమే. ఎందుచేతనంటే వీరి దండయాత్రలంతా ఈజిప్టుపైనే కేంద్రీకృతమైంది. తమ పోరాటానికి చెప్పినట్టుగా సుదూరపు బ్రిటన్‌లోనే సమస్యలేదు కూడా. ప్రపంచ న్యాయకర్తలైన నెహ్రూ, ఐసెన్‌హోవర్, అటీ ప్రముఖులంతా ఈ దర్యాలంతా సూదుపుకానీ అనే స్పష్టంగా చెప్పారు. పార్లమెంటులోని కార్మిక పక్షనాయకుడు మాట్లాడుతూ మనం అదిని న్యాయంగా ప్రకటిస్తున్నామని చెప్పారు. కాని నా విన్నపం ఏమంటే మనం అలా చెప్పడం అదినిన్యాయాలకు కూడా అన్యాయం చేసినట్టే. అదిదిలో న్యాయాలు తమ తింపిశోధం, పూట నింపుకోవడానికి జంతువులను చంపుతాయి. కాని ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సుల దురాగతాలకు అలాంటి కారణమేదీ చెప్పుకొనడానికి వీలు లేదు. అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని నూతనంగా పాతిపెట్టారు. ఈ దురాక్రమణకు బ్రిటన్ ఫ్రాన్సులకు ఎవ్వరూ రెచ్చగొట్టలేదు. స్పష్టంగా దురాగతానికి దిగారు. ఈరెండూ ఈ సంస్థలో సభ్యదేశాలు. అందువల్ల ఈ దేశాల దురాగతాన్ని విప్పడంగా ఈ సమావేశం ఖండించాలి. ఈ విషయంలో మా ప్రభుత్వాలతో సంప్రదించాలని వాదించడానికి వ్యవధి లేదు. ప్రపంచంలోని అన్ని రాజ్యాలు తమఅభిప్రాయాలను స్పష్టంచేశాయి. అందువల్ల మనమంతా కలిసి, సంప్రదించుకొని, మన అభిప్రాయాలను తెలియజేస్తూ ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సుల దురాగతాన్ని ఖండిస్తూ తీర్మానిద్దాం."

"ఒక్కవిషయం సుస్పష్టపరిస్తున్నాను. ఈజిప్టు ప్రతినిధివర్గంలో మొత్తం ఎనిమిదిమంది రావలసింది. కాని నేను ఒక్కడినిమాత్రం రాగలిగాను. తక్కిన వారంతా ఈజిప్టుపై బ్రిటన్ ఫ్రాన్సుల దురాక్రమణ మూలంగా పాలకులయారు. మహాసముద్రంలో శోరటంలోనూ కెరటం వచ్చినట్టు బ్రిటన్ ఫ్రాన్సు దేశాలు హడావుడిగా ఈజిప్టుపై బాంబులను వర్షించాయి. ఈ సంస్థలోను సమితిలోను ఇది రెండూ అగ్రరాజ్యాలు.

అమెరికన్ కాంగ్రెస్‌లో డెమొక్రాట్ల విజయం

ఇప్పటికి 224 స్థానాల గెలుపు

న్యూయార్క్, నవంబరు 8: ఇంతవరకూ తెలిసిన ఫలితాలనుబట్టి అమెరికా సెనెట్‌లోను, ప్రజాప్రతినిధుల సభలోను డెమొక్రాట్ పక్షానికి పూర్తి విజయం లభించింది. ప్రజాప్రతినిధుల సభలో వీరికి 224 స్థానాలు, రిపబ్లికన్ పక్షానికి 197 స్థానాలు వచ్చాయి. ఇంకా 14 స్థానాల ఫలితం మాత్రం తెలియవలసి ఉంది. ప్రజాప్రతినిధుల సభ మొత్తం సంఖ్య 435 సెనెట్‌లోని 96 స్థానాలలోను డెమొక్రాట్ పక్షానికి 49, రిపబ్లికన్ పక్షానికి 46 వచ్చాయి. ఇక ఒకేఒక స్థానం ఫలితం తెలియవలసిఉంది. 1954 లో జరిగిన ఎన్నికలలో ప్రజాప్రతినిధుల సభలో డెమొక్రాట్ పక్షానికి 232, సెనెట్లో 49 స్థానాలు వచ్చాయి. మొన్నటి ప్రతినిధిగా తిరిగి ఎన్నికైన డెమొక్రాట్ అధ్యక్షుడి ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ నిన్న మరణించారు.

ఈ ఎన్నికల ఫలితంగా కాంగ్రెసులో ఇద్దరు మహిళలకు ప్రాతినిధ్యత లభించింది. వీరిద్దరూ డెమొక్రాట్ పక్షానికి చెందినవారు. ప్రజాప్రతినిధుల సభకు 80 మంది స్త్రీలు, సెనెట్‌కు 17 మంది స్త్రీలు పోటీగా రాజకీయరంగంలో పాల్గొని పోటీచేశారు.

తిరువూరు ఆయుర్వేద సభ

తిరువూరు, నవంబరు 8: తాలూకా ఆయుర్వేద వైద్యులుండి ఏర్పాటు చేసిన ఆయుర్వేద ప్రచార సభకు శ్రీ కె. త్రిరంగాచార్యుల అధ్యక్షుడు వహించారు. త్రియుతులు ప్రకాశం జిల్లా అధికారులు కె.రాజమోహన్, రావూ రాధ్యులు, పు. పురుషోత్తం, యస్. రత్నయ్య, ఎ. పర్వతాల నాయుడు మొదలైన వారు ప్రసంగించారు. శ్రీ షేక్ బాబా సాహెబ్ వందన సమర్పణం చేశారు.

వైద్యంకోసం సనత్‌నగరంనుంచి అమీర్‌పేటకు యాత్ర

ఈ లోగానే మరణం సంప్రాప్తం

హైదరాబాదు, నవంబరు 8: సనత్‌నగరంలో నివసిస్తున్న పరిశ్రమలశాఖ సూపరింటెండెంట్ ఎ. ఎస్. మాధవరావు వైద్యచికిత్స నిమిత్తం అందక హృదయకంటల్ల నిన్నరాత్రి మరణించాడు.

నిన్న హాయంగా కాలం గడిపి రాత్రి సమయానికి అయనకు గుండెలలో కొంచెం నొప్పి వచ్చిందట. అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న వైద్యుడు వద్దకు వెళ్లాడని మాధవరావు అనుకోగా ఆ వైద్యుడు పరిచేసే కాలం ముగిసినందున ఆయన వెళ్లిపోయినాడట. పనిమీద అమీర్‌పేటకు వెళ్లాడనుకుంటే చాలాసేపటివరకూ రిక్షా దొరకలేదు. చివరికి ఎట్లాయితేనేం ఆయనకు రిక్షా దొరికింది. కంటి వద్దే అడవారికి రిక్షా దొరకలేదట.

ఎట్లాయితేనేం మాధవరావు ఒక డాక్టరు దగ్గరికి వెళ్ళాడు. కాని, ఆయనవద్ద కొంతసేపు మందులు లేవు ప్రకటించిన్నే చేసి, ప్రక్క క్లినిక్‌లో టెలిఫోన్‌లో కె. ఇ. ఫ్రమ్ అను పత్రిని పిలిచి అంబులెన్సు కొరకు పంపించవలసిందిగా కోరాడు. అంబులెన్సు రావడం ఆలస్యం అయ్యేసరికి బస్సులో ఆదినిని తీసుకు వస్తూండగా అంబులెన్సు ఎదురయింది. అప్పుడు బస్సులోనుంచి ఆయనను దించి అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తీసుకు వెళ్లి స్ట్రెచర్ మీద డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్లేటానికి ప్రయత్నించారు. డాక్టరు అందుబాటులో లేడు ట. అలాగా ఇద్దరు ఆయాలు వచ్చి చూడగా వాడి అంటంలేదట. ఇంజెక్షను ఇచ్చి, డాక్టరు వచ్చి చూచేప్పటికి మించిపోయింది. రాత్రి పదిన్నరకు మరణించాడు.

ఈ విషయాలన్నింటిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉద్యోగుల సంఘం వివరించారు. అత్యవసర పరిస్థితులలో చికిత్స లభించడానికి వీలుగా సనత్ నగరంలో వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు.

రాజధానిలో అబిసీనియా రాజు శ్రీ సెలాసీ

న్యూఢిల్లీ, నవంబర్ 8: ఇథియోపియా రాజు హెయిలీ సెలాసీ నేడు పార్లమెంటు భవనాలను, జాతీయ పదార్థంజాల పరిశోధనాశాలను భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తును దర్శించారు.

కంట్రోలు వస్తువులశాఖ డైరెక్టరు కార్యాలయం

మదరాసు, నవం 8: ప్రస్తుతం నెల్లూరు మైలాపూరులో ఉన్న ఆంధ్రప్రదేశ్ కంట్రోలు వస్తువుల డైరెక్టరు కార్యాలయం హైదరాబాదుకు తరలిపోయి నవం 10 వ తేదీనుంచి అక్కడ సెకాబాద్ పబ్లిక్ వర్కుల్ భవనంలో పనిచేస్తుంది.

కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారాభివృద్ధి

అడ్డంకులు తొలగాలని ఆసియా సోషలిస్టుల సూచన

బొంబాయి, నవంబర్ 8: ఆసియా దేశాలకు యితర కమ్యూనిస్టు దేశాలమధ్య వర్తక వ్యాపారాలు వృద్ధిపొందాలనీ, యీ విషయంలో వివిధ కూటాలు అమలు జరిపిన అనేక ఆటంకాలను తొలగించాలనీ, ఆసియా సోషలిస్టు సమావేశానికి చెందిన ఆర్థిక సమితి సూచించింది.

తరు పరిశ్రమలను జాతీయం చేసి విమర్శించి, ఆసియా దేశాలు మిశ్రమ ఆర్థికరూపతతో కూడిన విధానాన్ని అవలంబించాలని కూడా యీ ఆర్థిక సమితి హెచ్చరించింది.

సమస్త జాతీయీకరణ పథకాలను అతిక్రమించి ప్రధాన లక్ష్యంగా నిర్దేశితం కావాలనీ, యీ దర్యలో తన భౌగోళ్యత్వంవల్ల పారిశ్రామిక పూర్వపు నిధి పూర్తి విస్తారం పొందకలానిఆసియా సోషలిస్టుల ఆర్థిక సమితి కోరింది.

ఈ విధంగా ఆసియా దేశాల పారిశ్రామిక వ్యవస్థ ఒక సమున్నత స్థాయికి వచ్చేవరకూ విదేశీ, వ్యాపార రంగాలకు పూర్తి అవకాశం లభించాలని కూడా యీ సమావేశం విధాన్ని చేసింది.

ఆసియా సోషలిస్టు ప్రభుత్వాలు ముఖ్య ఆర్థిక సహకారాన్ని యితోధికంగా పొందినదలాలికి, యీసమావేశం, అంతర్జాతీయ పోషలిస్టు సంస్థ సహాయంతో, ఒక ఉద్యమాన్ని ఆరంభించాలని సూచించింది. అభివృద్ధి బాధించిన దేశాలలోని క్రేడిట్ యూనియన్లు, సోషలిస్టు పక్షాల పాంతీక నిపుణులతో ఒక వ్యవస్థను ఏర్పాటుచేసి, సోషలిస్టు రాజ్యాల అవసరాలకు వీరిని పంపాలని సోషలిస్టు ఆర్థిక సమితి తెలియజేసింది.

యుద్ధ విరమణ పరిష్కారమార్గంకాదు

న్యూఢిల్లీ, నవం 7: పశ్చిమాసియా పరిణామాలను భారత ప్రభుత్వం యివాళ పర్యవేక్షించింది. రేపు కూడా సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తుంది.

బ్రిటన్ ఫ్రాన్సులు ప్రకటించిన యుద్ధవిరమణ ఉత్తరువు ప్రభుత్వ వర్గాలలో చాలావరకు వ్యవస్థకలిగించింది. అంతేకేవలం యుద్ధ విరమణను ప్రకటించినంతమాత్రాన అక్కడి సమస్యలన్నీ పరిష్కారం కాలేదని, యీ వర్గాలు భావిస్తున్నాయి.

ఇటీవల పోరాటంలో ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న సినాయ్, గాజా ప్రాంతాలనుంచి తాను తప్పకోవడం అసంభవని ఇజ్రాయిల్ ప్రధాని డాక్టర్ బెన్ గురియన్ ప్రకటించడంవల్ల, పరిస్థితి విషమంగా పరిణమించగలదని యిక్కడి అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

అయితే అమెరికాలో ఎన్నికల పూర్తికావడం కొంత ఆలస్యమవుతూ ఉన్నదని వీరంటున్నారు. పరిస్థితి తీవ్రతను తగ్గించేందుకు, సమితి యిప్పుడు అధికంగా కృషి చేయగలదని వీరిభావం. ఈజిప్టు భూభాగంనుంచి, బ్రిటిషు ఫ్రాంచి, ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ, పరిస్థితి పరిష్కారానికి ప్రధాన అంశంగా యిక్కడి భావిస్తున్నారు. ఈవిషయంలో సమితి తీర్మానం మేరకు అమెరికా బ్రిటన్, ఫ్రాన్సులపై, తన పత్తిని తేలవేయవని గూడా కొందరు చెప్తున్నారు.

యుద్ధ విరమణ పరిష్కారమార్గంకాదు

న్యూఢిల్లీ, నవం 7: పశ్చిమాసియా పరిణామాలను భారత ప్రభుత్వం యివాళ పర్యవేక్షించింది. రేపు కూడా సమావేశమై పరిస్థితిని పరిశీలిస్తుంది.

బ్రిటన్ ఫ్రాన్సులు ప్రకటించిన యుద్ధవిరమణ ఉత్తరువు ప్రభుత్వ వర్గాలలో చాలావరకు వ్యవస్థకలిగించింది. అంతేకేవలం యుద్ధ విరమణను ప్రకటించినంతమాత్రాన అక్కడి సమస్యలన్నీ పరిష్కారం కాలేదని, యీ వర్గాలు భావిస్తున్నాయి.

ఇటీవల పోరాటంలో ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న సినాయ్, గాజా ప్రాంతాలనుంచి తాను తప్పకోవడం అసంభవని ఇజ్రాయిల్ ప్రధాని డాక్టర్ బెన్ గురియన్ ప్రకటించడంవల్ల, పరిస్థితి విషమంగా పరిణమించగలదని యిక్కడి అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు.

అయితే అమెరికాలో ఎన్నికల పూర్తికావడం కొంత ఆలస్యమవుతూ ఉన్నదని వీరంటున్నారు. పరిస్థితి తీవ్రతను తగ్గించేందుకు, సమితి యిప్పుడు అధికంగా కృషి చేయగలదని వీరిభావం. ఈజిప్టు భూభాగంనుంచి, బ్రిటిషు ఫ్రాంచి, ఇజ్రాయిల్ సైన్యాల ఉపసంహరణ, పరిస్థితి పరిష్కారానికి ప్రధాన అంశంగా యిక్కడి భావిస్తున్నారు. ఈవిషయంలో సమితి తీర్మానం మేరకు అమెరికా బ్రిటన్, ఫ్రాన్సులపై, తన పత్తిని తేలవేయవని గూడా కొందరు చెప్తున్నారు.

చీరాలవీధి నాటకశాల

చీరాల, నవంబరు 8: పురపాలక సంఘం నిర్మించిన వీధి నాటకశాల నిర్మాణం పనియాయికి అభిలాంధ్ర నాటకసభ నిన్న పత్యేకారేంద్ర నాటకం ప్రదర్శించారు. రాష్ట్రపతి పథకాన్ని బహుమతిగా పొందిన శ్రీమతి కృష్ణకుమారి ధరణజాట్యం చేసింది. కమిషనరు శ్రీ పీతారామయ్యనాయుడు వందన సమర్పణ చేశారు.

శ్రీ త్యాగరాజ సంగీత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం శ్రీ పోటుకూరి ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ కొల్లి పర నాగలింగేశ్వర సభికులకు వ్యాగలింగేశ్వర నిచేశారదిపాలు. ఆంధ్రలో సంగీత కళను అభివృద్ధి చేయడం తమ ముఖ్యోద్దేశ్యమన్నారు. గత సంవత్సరములో పాఠశాల చేసిన కృషిని వివరించారు. శ్రీయుత గూడి సత్యనారాయణ తదితరులు శ్రీ కొల్లి పరనాగలింగేశ్వర సంగీత కళాభివృద్ధికి చేస్తున్న కృషిని వారిని అభినందించారు. శ్రీ నాగలింగేశ్వర పాటకచేరి చేశారు.

కొలంబోరాజ్యాల సమావేశం

ఇదిలా ఉండగా కొలంబో రాజ్యాల సమావేశం లోగడ అనుకున్నట్లు యీ 12 న జరుగుతుందనీ దీని అవసరం అప్పటికి, యిప్పటికి ఒకే విధంగా ఉన్నదనీ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఖట్మాండూ, నవంబరు 8: ఆసియా ఆఫ్రికా దేశాలకు పాశ్చాత్య వాదుల దురాక్రమణ వర్యలను అరికట్టే నిమిత్తం ద్వితీయ ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమావేశం జరపటానికి చైనా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈజిప్టుపై యుద్ధం; అరబ్ రాజ్యాల చైతన్యం

[ప్రత్యేక వ్యాసాలు]

అరబ్ యూదుజాతుల అనాది శత్రుత్వం

ప్రచండ చాళుక్యులు [పెద్ద కథ]	—హారీత శివశర్మ
కర్ణోపదేశం (ప్రాచీన గాథ)	—పి. గణపతిశాస్త్రి
పాలపొంగు (కథ)	—వేదవతి
అమెరికాలో నవంబరు పండుగ	—వ్యాసం
జీవితపు విలువలు [కథ]	—భమిడిపాటి జగన్నాథరావు
చరితార్థుడు (కథ)	—'విరించి'
అతివృష్టి-అనావృష్టి-(కథ)	—పాలంకి వెంకటరామచంద్రమూర్తి
శాలం; పొదుపు (వనితాలోకం)	—జయప్రద
ఆడపిల్లల చదువు	—బళ్ల అహల్యాదేవి
భారత ఫిలిం పరిశ్రమ పురోగమనం	—వ్యాసం

ఇంకా బాలసాహితి సీరియల్, మంత్రాలు నమ్మకాలు, సినిమా.

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
14-11-56 బుధవారం
60 పేజీలు వెల 4 అణాలు
ఈ సంచికలో ప్రత్యేకాకర్షణలు

వ్యాపారస్థుల నిజాయితీ ఋజువుకు కొత్త అవకాశం

భారత పారిశ్రామిక విధానంపై అమెరికా ప్రవీణుని అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబరు 7: భారతదేశంలాంటి సామ్యవాద దేశంలో, వ్యాపారరంగం ధర్మకర్తలు, దాని నిజాయితీపై ఆధారపడి ఉంటుందనీ, యీ అంశం ఋజువు అయ్యేందుకుగాను వ్యాపారరంగానికి మరొక కొత్త అవకాశాన్ని కల్పించడం జరిగిందనీ, భారత వ్యాపారవిధానాన్ని పరిశీలించిన ఆర్థిక శాస్త్రజ్ఞుడు శ్రీ హారీబిన్నీక్ చెప్పారు.

వ్యాపారరంగ భవితవ్యంతోపాటు, భారతదేశంలో విదేశీ పెట్టుబడులకు గల అవకాశాలను వీరు పరిశీలించారు.

కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫర్డు పరిశోధక సంస్థం, ఫోర్డుసంస్థ కలిసి యీ పరిశీలనను ఏర్పాటు చేశాయి. భారత ప్రభుత్వం పనుస్త సదుపాయాలు కల్పించింది.

ఇదివరంగా శ్రీ రాబిన్నీక్, గత సంవత్సరం పాకిస్తాన్, శ్రీ లంక, తాయిలాండ్, ఇండొనీషియా, జపాన్ ఫిలిప్పైన్ దీవులలో పర్యటించి ఆయా ప్రభుత్వాల పారిశ్రామిక విధానాల దృష్ట్యా కొన్ని సూచనలు చేశారు.

భారత పరిస్థితులను పరిశీలించిన మీదట శ్రీ రాబిన్నీక్ యీ విధంగా చెప్పారు. "భారతదేశం కొత్తగా ప్రవేశించిన పారిశ్రామిక విధానంలో జాతీయ కరణను ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిర్దేశించలేదు. సామ్యవాద దేశం, నిరంతరం ప్రభుత్వంగా రూపొందటానికి ఏమాత్రం అవకాశం లేదు. ఈ సంవత్సరపు భారత పారిశ్రామిక తీర్మానం, ఒక నూతన పంథాను అనుసరిస్తుంది. వ్యాపారరంగం స్వేచ్ఛగ

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ పండిత ఉద్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవాడిక్కడి యోలో విముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు

* విశాఖపట్నం *

ప్రతినెల 10 మరి 2 నుండి సా॥ 7-30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు ఫోన్ : 682
1 * రాజమండ్రి *

ప్రతినెల 11-వ తేది (ఉ॥7-30 నుండి సా॥ 5వరకు) కాశతి నివాస్ ఫోన్:22-A
* విజయవాడ-2 *

ప్రతినెల 12 తేదీ పెలికంహోటల్, సుమతి బిల్డింగ్ గాంధినగర్ ఫోన్ : 286
1 * గుంటూరు *

ప్రతినెల 13-వ తేదీ, ఉదిన్ శ్రీ కృష్ణ భవన్ పైనా రోడ్డు ఫోన్ : 181
2 * మదరాసు *

ప్రతినెల 14, 15 అంబాసిడర్ హోటల్ 151 మౌంట్ రోడ్, ఫోన్ : 86928
హైదరాబాదు

ప్రతి నెల 29 తేదీ, అశోక్ మహల్ హోటల్ కింగ్ కోఠీరోడ్ ఫోన్ : 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు నిజమైన వైద్య సలహా పొందుడు. వేళకుతప్పకుండుటకు విమానంలో వెళ్లుడు

"నవరత్న కల్ప" వాడండి

పత్రాలు మాటిక్యాలు, ముత్యాలు పగడాలు పచ్చలు గోమేదికములు నీలమణులువగైరా తొమ్మిది విలువగలరాళ్లు కలవివి.

సరముల బలహీనత అజీర్ణవ్యాధులు పోదకాలు, భగందరము, తొల్లి, వాడి వణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం దీర్ఘవ్యాధులు మాత్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది ఉచిత లిటరేచరుకు కేంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams "Navratn

వైద్యము

క్షౌరశ్రీ చికిత్సలో కాన్సర్ నయం చేయబడును. మద్రాసు-1 నెం. 174, బ్రాడ్వేలోని చాతి అడ్వెర్ టైజింగ్ C/o శ, పండిట్ ఇ. శ్రీనివాసచారిని సంప్రదించండి.

క్రౌన్ - మద్రాసు

శుక్రవారం 9-11-56 నుండి రోజు 3 ఆటలు శివరావు, డా॥ మద్దూరావు, కృష్ణకుమారి నటించిన తెలివితేటలవారి

చిన్నమ్మ కథ (తెలుగు)

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో దక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIAB-TES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోజాకారోజామృత్యువుకు అవస్థపడుతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి క్షువగా దాహం, ఆకలి, తరచుగా దక్కెరశోగావి, లేక దక్కెరలేకుండగావి మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనన్ భారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకట వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు మందేమూత్రంలోపక్కెర తగ్గింది అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యం లేదు ఇన్ జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 అ ప్యాకింగు పోస్టేజి ఉచితము

Venus Research Laboratory (A P)
P O. Box No 587, Calcutta.

డెంటానిక్

ఆంట సెప్టిక్ టూత్ పౌడరు రోజూ వాడుటకు అదర్శమైనది.

దంతములకు మెరుగునిచ్చును
*
చిగుళ్లకు బలమిచ్చును
*
నోటి దుర్వాసన పోగొట్టును
*
మనోహరమైన శ్వాసనిచ్చును
*
బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి కాన్పూరు.

మద్రాసు సేటుకు డిస్ట్రిబ్యూటర్లు.
మెసర్సు ఆర్ ఎల్ గాంధీ & కం॥
59 ఎందరు వీధి మద్రాసు-1
ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ కుమ్మరవీధి, విజయవాడ-1 & విజయనగరం.

హైదరాబాదు ఆంధ్రపత్రిక కార్యాలయంలో ఎలిమెంటరీ పరీక్షలకు డా॥ బూర్గుల రామకృష్ణరావు చే ప్రారంభోత్సవం (హాఫ్ టోన్ స్టూడియో)



ప్రారంభోత్సవానికి వచ్చిన పెద్దలు: శ్రీయుతులు రామకృష్ణరావు, లక్ష్మీనరసింహండోర, మాంపాటి హనుమంతరావు, కాశీపతి, గోవిందన్, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు (హాఫ్ టోన్ స్టూడియో)



పమితి విద్యా వైజ్ఞానిక సంస్థ ప్రతినిధులకు వ్యక్తిపూర్వకంగా జరిపిన పిల్లల విద్యాప్రదర్శనలో బహుమానం అందుకొంటున్న రాష్ట్రపతి.

సచివాలయ కొలువు

ఏటి ఈతకూ దూడ మేతకూ సరి

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, నవంబరు 8 ఆంధ్ర ప్రదేశ్ సచివాలయం ఉద్యోగులు పెమ్మది పెమ్మదిగా కుదుటబడుతున్నారు సచివాలయం ప్రారంభమై మూడు రోజులయినా ఇంకా మంత్రుల గగుల లోనే అమరికలూ, కేటాయింపులూ పూర్తికాలేదు. ఇక సిబ్బంది సంగతి చెప్పనవసరంలేదు కొందరు మంత్రులు కలకతా కాంగ్రెసు సమావేశానికి వెళ్ళి నందున వారు తిరిగి వచ్చేవరకు పరిస్థితి ఒకవిధంగా కుదుటపడగలదని అనుకొంటున్నారు

మరమ్మత్తులూ, కుర్చీ దెబ్బలూ, బల్లలాగుళ్ళూ, కాగితాల కట్టలను విప్పడం, స్వీపులు సచివాలయంలో ఎక్కడికి వెళ్ళినా వినిపిస్తున్నాయి సిబ్బంది స్థల నిర్ణయమైనా పూర్తి కానందున వారు ఇంకా వసారాల లోనే తిరుగుతున్నారు కట్టలను విప్పించి కొందరు సర్దుకుంటున్నారు కొగితాలను చూడడంలో మరికొందరు నిమగ్నులయినారు.

పై అంతస్తుకు ఇంకా మెట్లు కట్టి సిమెంట్ పూస్తున్నారు. పనివారు అదే ఎగిగా పనిచేస్తున్నారు. రాష్ట్రీయ వ్యవహారాలశాఖ కార్యాలయం వసారాలో పక్కన చెక్కమార్పు జరుగుతున్నది. సచివాలయం భవనం పైఅంతస్తు నిర్మాణం త్వరలో పూర్తి కావచ్చు అది పూర్తిఅయి అమరికలన్నీ కుదుట పడేవరకు పదిహేనురోజులు పట్ట వచ్చు

సచివాలయం ఉదయం పదిన్నర నుంచే పని ప్రారంభించాలనే ఏర్పాటు చిన్న ఉద్యోగులకు సౌకర్యంగా లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉద్యోగులు ఒకటి రెండుసార్లు విన్నవించుకున్నారు. వారి విజ్ఞప్తిలో ఈ విధంగా ఉన్నది. "సచివాలయానికి మాకు మొదలు 8 మైళ్ళ దూరంలో మాలో చాలామందిని ఉంటున్నాం మాకు బసలు అక్కడ ఇచ్చారు. రవాణా చిక్కులూ, ఇతర ఇబ్బందులవల్ల పదిన్నరకే కార్యాలయాలకు చేరుకోడం సాధ్యం కాకుండా ఉన్నది మధ్యతరగతి కుటుంబాలలో గృహిణి బాధేదిగానూ వంటమనిషిగానూ పని చెయ్యాలి. పదిన్నరకు కార్యాలయాలకు రావాలంటే తొమ్మిదిన్నరకు భోజనం పూర్తి కావాలి ఆలోపల ఇళ్ళలో వంటలు కావు. అందువల సచివాలయం మామూలుగా ఉదయం పదకొండు గంటలనుంచి సాయంకాలం అయిదు గంటలవరకూ పనిచేసే ఏర్పాటు చేయిందవలసిందిగా కోరుతున్నాం."

"బయాలసమస్యలు!— ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవణ సందర్భంలో రెండు నెలల జీతంముందుగా ప్రభుత్వం మాకు ఇప్పించారు పన్నెండు దఫాలుగా ఆ సొమ్ము తీసుకుంటామన్నారు వసంబరు జీతంనుంచే వాయిదాల వసూలు ప్రారంభిస్తామంటున్నారు ఈ వసూలు ఆరు మాసాలు వాయిదా వెయ్యాలి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డప్పుడు ముంగుగా ఇచ్చిన జీతాలను 18 వాయిదాలలో వసూలు చేశారు ఇప్పుడు కూడా అదేవిధంగా వసూలు చెయ్యాలి. మొదటి రోజులలో కర్నూలు లోనే రాజధాని లలో ఉచితంగా నివాసం ఉండ నిచ్చారు తరువాత తీసుకున్న అద్దె అయి వారు మాత్రంగా ఉండేది కర్నూలు చిన్న పట్టణమైనందున రవాణా చిక్కులు లేవు బస్సులకు ఉద్యోగులు సొమ్ము ఖర్చు చేయవలసిన ఇబ్బంది ఉండేది కాదు. విశాలాంధ్రకు హైదరాబాదు రాజధాని అయింది. హైదరాబాదు పెద్దనగరం అందువల్ల మా ఇబ్బందులు ఎక్కువయినవి. నగరానికి ఏడు మైళ్ళలో ఉన్న పనత్ నగరంలో మాలో ఎక్కువమంది ఉంటున్నారు' రిక్షా, టాంగా లారీ, టాక్సీలచార్జీలు చాలా ఎక్కువగా ఉన్నాయి. స్థానికంగా వారుకలోఉన్న ఉర్దూ భాష చాలామందికి అపరిచితమైన వైఖరుందున రిక్షావాళ్ళు పెట్టే ఇబ్బందులు చాలా ఎక్కువైనాయి. ప్రయాణాలకూ, బాకీలకూ పోను మిగతాడబ్బు ఇక్కడ బస్సులకూ రిక్షాలకూ సరిపోతోంది అందువల్ల ఒక నెల జీతం విరాళంగా ఇప్పించవలసిందిగా కోరుతున్నాం'

పొదుపుతోతో పరిశీలించి వీలైనంత సౌకర్యం కలుగచేస్తామనీ ఉద్యోగుల కష్టాలుతీరుటకు తెలుపుదనీ ప్రధాన కార్యదర్శి చెప్పారు. సచివాలయం పనులన్నీ త్వరగా పూర్తి చేయించే విషయమై ప్రధాన కార్యదర్శి శ్రద్ధగా పనిచేస్తున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న డా॥ బూరుల రామకృష్ణరావు-ప్రక్కన ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. భగవంతం, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ మాడపాటి హనుమంతరావు.

రాజమండ్రిలోని ప్రభుత్వ కళాశాల సాంఘిక సేవాసమితి సభ్యులైన విద్యార్థులూ, పూర్వ విద్యార్థులూ కలసి 'తూడు-జోడు' హాస్యనాటిక ప్రదర్శించారు రచయిత, శ్రీ భీమిడిపాటి కామేశ్వరరావు (మధ్యలో) వారి కుడిప్రక్కన శ్రీ ఎం. వి. ఎస్. చారి, ఎడమప్రక్కన కళాశాల అధ్యాపకుడు శ్రీ హరి ఆదిశేషులు, వెనుకన కార్యదర్శి శ్రీ పోలేపల్లి సుబ్బారావు

వెనకపడ్డవారికి గృహవసతి

ఈవీడు 250 ఇళ్ల నిర్మాణం

మద్రాసు, నవంబరు 8. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికాలంలో భారతప్రభుత్వం ఇచ్చే ధనసహాయంతో వెనకబడ్డజాతుల కోసం రూ 12½ లక్షల వ్యయంతో 1250 యిండ్లను కట్టియిస్తామని విశదపరచం తయారుచేసింది

ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ డైరెక్టరు శ్రీ యస్ యాగంటి తెలియజేస్తూ వాటిలో 250 యిండ్లు మొదటిసంవత్సరం (శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో 100, విశాఖపట్నం జిల్లా తెండుర్తిలో 100, అనంతపురం జిల్లా పోమవరంగ్రామంలో 50 నిర్మించడానికి పని మొదలెట్టనని చెప్పారు. ఈ ప్రదేశాలలో నిర్మించే ప్రతిఇంటికీ వెయ్యి రూపాయల ఖర్చవుతుంది అందులో రూ 750 లోను భారత ప్రభుత్వం, రూ 250 తరగు యిల్లు తీసుకోగల ఆసామి శ్రమదానంచేసే పద్ధతిలో ఏర్పాటుఅవుతున్నవి వీనితో పాటు దొడ్డవసతి పారిశుద్ధ్యం, దీపాలు మొదలైన ఖర్చులకింద ప్రభుత్వం ప్రతియింటికి రూ 250 చొప్పున అదనంగా ఖర్చు చేస్తారు. ఈవిధంగా ఏర్పడే వాడలలో కనీసం పదోవంతు యిండ్లకు పశువులు కూడా ఉండాలని సూచిస్తుంది.

ఉపాధ్యాయుల జీతాల పెంపు

మద్రాసు ప్రభుత్వ చర్య

మద్రాసు, నవంబరు 8 ఎలిమెంటరీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక అదనపుజీతాన్ని మంజూరు చేసూ మదరాసు ప్రభుత్వం ఉత్తరవు జారీచేసింది. అన్నిరకాల సెకండరీ గ్రేడు పాఠశాలల ఉపాధ్యాయులకు నవంబరు 1-వ తేదీమంచి రూ45-2-85 వరకు పరిమితమైన జీతాలప్రమాణాన్ని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వ సహాయంపొందే లోయర్ ఎలిమెంటరీ పాఠశాలలలో పెయిడ్ పనిచేసే అయిన ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పెయింగ్ కానివారికి కూడా నెలకు రూ 7 ఎక్కువ అవుతుంది ఇతర లోయర్ ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులకై నెలకు రూ 39 అంతకు తక్కువ జీతాలు ఉంటేవారికి నెలకు రూ 6 అదనపు జీతం ఇస్తారు.

నెలకు రూ 40 జీతాలు గల హైయర్ గ్రేడ్ ఉపాధ్యాయులకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులందరికీ నెలకు రూ 5 ఎక్కువ లభిస్తుంది.

మద్రాసు, నవం 8 ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డ నాటినుంచి మద్రాసులోగల ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలు కూడా ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలకు మధ్య (1 గం. నుంచి 1.30 వరకు అరగంట విరామంతో) పని చేయాలని ప్రభుత్వం ఉత్తరవు చేసింది.

నేడే చూడండి 5-వ వారం
విజయ వంతముగా నడుచుచున్న

'అనాసిన్'
నాలుగు మందులు గలది వైద్యుని ఔషధయోగమువంటిది
1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్
'అనాసిన్'— కొద్ద బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి సరములమధ్యస్థానము లందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కంఠ నొప్పులనుండి త్వరగా, మరణకరమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. నేపించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జాగరకముందు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది మండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు 'అనాసిన్' అక్షరాలు జనంకు అధానివారణకు ఎందుకనగా ప్రతివాడున్ను 'అనాసిన్' ను కొనగలడు.
ఒక ప్యాకెట్ రర 2 అణాలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

V 61.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd by S. Radha Krishna, at The Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.